


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 13 జనవరి 2025 15 పేజీలు


# సాగుకే... భరోసా...

- ఈనెల 26 నుంచి ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా..
- భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే పెట్టుబడి సాయం..
- వ్యవసాయ యోగ్యం కాని భూములు రైతు భరోసా నుంచి తొలగింపు..
- పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులని ప్రకటించిన ప్రభుత్వం.
- ఫిర్యాదుల పరిష్కార బాధ్యత కలెక్టర్లకు అప్పగించిన ప్రభుత్వం..
- రైతు భరోసా మార్గదర్శకాలు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం..





సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో
బోనాల వెంకటేశ్

ప్రభుత్వం రైతు భరోసా విధి విధానాన్ని ప్రకటించింది. దానిలో భాగంగా సాగు చేసే భూమికే రైతు భరోసా అందిస్తామని తెలిపింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు బంధు అందించింది . ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా అందిస్తామని ..సాగు లేని భూమికి రైతు భరోసా లేదని తెలియజేసింది. దీనితోపాటు భూభారతిలో నమోదైన వ్యవసాయ భూమికే భరోసా ఉంటుందని తెలిపింది. 2లో

## అర్హత ఉన్న చివరి లబ్ధిదారు వరకు
# న్యాయం చేస్తాం

- వ్యవసాయానికి యోగ్యమైన భూమికి ఏడాదికి రూ.12 వేల రైతు భరోసా
- వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు
- 26 నుండి రేషన్ కార్డుల పంపిణీ
- వచ్చే నెల నుండి 6 కిలోల సన్న బియ్యం
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



# ఆదాయం బారెడు.. సౌకర్యాలు శూన్యము..

- జనంతో నిత్యం కిటకిటలాడే ఆలయం
- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు
- పూజారులు, ఆలయ కమిటీల మధ్య సమన్వయ లోపం
- మోహిని కుంట మల్లన్న స్వామి ఆలయ పరిస్థితి

సూర్య చందుర్తి

షష్టి మాసము నుండి మొదలుకొని ఉగాది వరకు చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న మోహిని కుంట మల్లన్న స్వామి ఆలయానికి ప్రతి ఆదివారం, బుధ వారాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కాకుండా మహారాష్ట్ర నుండి కూడా అధిక సంఖ్యలో (మిగతా 2లో)



# వివేకానందుని జీవితం - యువతకు ఆదర్శం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- సుల్తానాబాద్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

2లో



సూర్య- సుల్తానాబాద్

# సాగుకే... భరోసా...



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**
**బోనాల వెంకటేశ్**

గత ప్రభుత్వం ఎకరాకు 6000 చొప్పున రైతు భరోసా ఇచ్చేది ...ఎన్నికల వేళలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే 7500 ఇస్తానని ఎన్నికల వాగ్దానం చేసింది . కానీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం తర్వాత ఇటీవల ముఖ్యమంత్రి ఆరువేల రూపాయలు మాత్రమే ఇస్తామని తెలిపారు. దీంతో రైతులు ఆశగా ఎదురుచూసిన రైతు భరోసా పెంపు...కేవలం మాటలకే పరిమిత మయ్యిందని.. . కేవలం సాగు భూమికే భరోసా ఇస్తానన్న ప్రకటనకు చూసి మరింత నిరుత్సా హంలో ఉన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు పంటలకు రైతు భరోసా ఇవ్వలేని పక్షంలో వాటి విషయమై ఏదైనా ప్రకటన ఉంటుందని రైతులు ఎదురుచూశారు... దాని ఊసే ఎత్త లేకపోవడంతో రైతులు అసనాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉంటే పోడు భూముల విషయమై గిరిజన రైతులకు భరోసా ఇవ్వాలని ఉద్దేశంతో ఆర్వోఎఫ్ఆర్ ( రికార్డు ఫర్ ఫారెస్ట్ రైట్స్) భూములకు కూడా రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో కలిగే ఏదైనా సమస్యలకు కలెక్టర్ కు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పింది. ప్రభుత్వ ఏర్పడి నుంచి రైతు భరోసాగా ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రకటన ఒకింత ఆనందాన్ని కలిగించినా.. ఆచరణలో వచ్చే వరకు ఎన్ని సమస్యలు ఎదురౌతాయని ఆందోళన చెందుతున్నారు. చూడాలి... రైతు భరోసా ఎంతమంది రైతులకు భరోసాగా ఉంటుందో...

# అర్హత ఉన్న చివరి లబ్ధిదారు వరకు న్యాయం చేస్తాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చివరి లబ్ధిదారు వరకు న్యాయం చేస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసంఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక, సమీక్ష సమావేశం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7500 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతుల అకౌంట్లో వేసామని తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని జిల్లాలు పర్యటించి రైతు భరోసా విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, సాగుకు యోగ్యంలేని భూము లకు రైతు భరోసా ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలు గత సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పథకం పని చేసి ఉండాలని తెలిపారు. వ్యవసాయ కూలీలకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా అందలేదని వివరించారు. పది సంవత్స రాల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ముందుకు వెళ్లలేదని అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు 90 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండేవని, అధికారంలోకి వచ్చాక కేవలం 4 9వేల కొత్త కార్డులు మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని, ఇంతమంది అర్హులు అయితే అంతమందికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యులను కూడా రేషన్ కార్డులలో చేరుస్తామని అన్నారు. ఈనెల 26 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు.తినడానికి యోగ్యం లేని బియ్యాన్ని ఇవ్వడం వల్ల ప్రజలకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల రేషన్ బియ్యం పంపిణీలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తున్నామని తెలిపారు. వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తామని వివరించారు.రూ. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మొదటగా ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేనివారికి ఈ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మధ్యలో వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు వాడకుండానే రాష్ట్రవ్యాప్తంగా ఈ వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎటువంటి కటింగు, కోత లేకుండా పౌరసరఫరాల శాఖ ద్వారా విజయవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. దొడ్డు వడ్లు విక్రయించిన రైతులకు మూడు రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లించామని తెలిపారు. సన్న వడ్లకు మరో రూ. 500 బోనస్ అందజేశామని వివరించారు. ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రొండ్లవాగు, పత్తిపాక, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. నీటి లభ్యత ఉన్న ఏ సాగునీటి పథకాన్ని అయినా ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తామని వివరించారు. పథకాల అమలుకు అధికార ఎలంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశం లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీలు టీ.జీవన్ రెడ్డి, టీ.భాను ప్రసాదరావు, ఎల్.రమణ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంగుల కమలాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పాడి కౌశిక్ రెడ్డి, విజయ రమణారావు, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, అరుణ శ్రీ, అఖిల్ మహజన్, లక్ష్మి కిరణ్, అబ్దుల్ అజీజ్, భీమా నాయక్, వేణు, బి.ఎస్.లత పాల్గొన్నారు.



## కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తీవ్ర వాగ్వాదం

కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యాచరణ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమా వేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య తోపులాట జరిగింది.సమావేశంలో సంజయ్ కుమార్ మాట్లాడుతుండగా నువ్వు ఏ పార్టీ నుండి గెలిచావు ఏ పార్టీలో చేరావు అంటూ కౌశిక్ రెడ్డి మైక్ లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో మాట మాట పెరిగి తోపులాట జరిగింది. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలోనే రగడ జరిగింది.ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు%ొ%. సంజయ్ కుమార్ పైకి వెళ్తున్న కౌశిక్ రెడ్డిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయినా కూడా కౌశిక్ రెడ్డి వినకపోవడంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని అడ్డుకొని బయటకు ఈడ్చుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది హేయమైన చర్య అని మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి విచక్షణ కోల్పోయి ప్రవర్తించారని, రాజకీయ దురుద్దేశం తోనే గొడవ పడ్డారన్నారు. పార్టీలకతీతంగా సమీక్ష సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరినీ ఆహ్వానించామని అన్నారు. సంజయ్ కుమార్ మాట్లాడేటప్పుడు కౌశిక్ రెడ్డి మైక్ లాక్కునే ప్రయత్నం చేసి దాడి చేసేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. పోలీసులు బయటికి తరలించిన అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ%ొ% సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని లేకపోతే ఎక్కడికి వెళ్లినా అడ్డుకుంటామని తెలియజేశారు.

# ఆదాయం బారేడు సౌకర్యాలు శూన్యము

(మొదటి పేజి తరువాయి)

భక్తులు వచ్చి స్వామివారికి బోనం సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు స్వామివారికి వచ్చే ఆదాయము బారెడు అయినా సౌకర్యాలు మాత్రం శూన్యము అని ఆలయానికి వచ్చే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వామివారికి భక్తుల నుండి కానుకల రూపంలో డబ్బు బంగారం వెండి రూపేనా కాకుండా గోవులు, గొర్రెలను కూడా సమర్పించు కుంటారని అంత ఆదాయం, ఉన్నప్పటికీ ఆలయ కమిటీ, ఆలయ పూజా రుల మధ్య సమన్వయ లోపంతో సౌకర్యాలు లేక ఆలయానికి వచ్చే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలయం లోనికి పాదాలను కడుక్కొని వెళ్దామంటే నీటి సౌకర్యం లేదు.

**- భక్తుడు దొమ్మాటి మల్లయ్య జగిత్యాల జిల్లా**

ప్రతి సంవత్సరము ఆలయానికి వచ్చి బోనం సమర్పించుకొని స్వామివారికి మొక్కులు సమర్పించుకుంటామని ఆలయానికి నీటి సౌకర్యం లేక కనీసం స్వామివారి గుడిలోనికి కాళ్లు కడుక్కొని వెళ్దామంటే నీరు లేదని సమీపంలో ఉన్న పొలాల మోటార్ పంపుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నామని ఆలయానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుండునని భక్తుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయ అసౌకర్యాలను గురించి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట గంగాధరను వివరణ కోరగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు రావడం వాస్తవమేనని నీటి సౌకర్యార్థము ఒక బోరు వేయడం జరిగిందని అది భక్తులకు సరిపోవడం లేదని ఆలయ అభివృద్ధికి పూజారులు సహకరించడం లేదని త్వరలోనే మరో నీటికొండిని నిర్మించి భక్తులకు ఇబ్బంది కలగకుండా తమ కమిటీ కృషి చేస్తుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# వివేకానందుని జీవితం - యువతకు ఆదర్శం

**సూర్య- సుల్తానాబాద్**

వివేకానందుని జీవితం యువతకు ఆదర్శప్రాయం అని, ఆశయ సాధనలో యువత ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. . ఆదివారం స్వామి వివేకానందుని 163 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవ పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన, వివిధ రంగాల్లో నైపుణ్యతా శిక్షణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు దాన్నాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలక సతీష్, డి. రాజయ్య, దూడం ఆంజనేయులు, కుమార్ కిషోర్, ఆవుల శివ కృష్ , అమీనొద్దీన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, మీ నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్ లతో పాటు పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



క్రీడాకారులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, క్రీడలు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమార్ స్వామి, వీణవంక టౌన్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకను మరింత పురోగమింపజేశారు.

# మాహా శివరాత్రి ఏర్పాట్లను మెరుగుపరచాలి

## - మాజీ ధర్మకర్త పొలాస నరేందర్



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లను మెరుగుపరచాలి మాజీ ధర్మకర్త పొలాస నరేందర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రము నుండే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడ లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శనం కొరకు వస్తారని అన్నారు.రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న రోడ్లు చాల అధ్వాన్నంగా ఉన్నాయని, రొడ్లతో పాటుగా మురికి కాలువలు సరిగా లేవన్నారు. శానిటేషన్ కూడా చాల ఇబ్బంది కరంగా మారిందని, రాజన్న ఆలయం పరిసరాల ప్రాంతంలో చెడిపోయిన రోడ్లను, మురికి కాలువలను, శానిటేషన్ ను మెరుగు పరచాలని కోరారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులలో, వేలాది మంది భక్తులు రాజన్న అనుబంధ ఆలయాలు అయిన శ్రీ భీమేశ్వరాలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం, శ్రీ కేదారేశ్వర స్వామీ వారి ఆలయం, శ్రీ నగరేశ్వర స్వామీ ఆలయంతో పాటుగా నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆలయాలతో పాటు తదితర అనుబంధ ఆలయాలను రిపేర్లు చేసి మెరుగు పరచాలని కోరారు. మహాశివరాత్రి జాతరకు పూర్తి స్థాయిలో ధర్మకర్తల మండలి వేయాలని, వీలుకానిచో 6 మాసాలకు తగ్గకుండా రెనోవేశన్ కమిటీని నియమించాలని శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ను కోరారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఆలయానికి పూర్తి స్థాయిలో ధర్మకర్తల మండలి లేకపోవడం వలన జాయింట్ కమీషనర్ క్యాడర్ గల ఆలయానికి తగిన అధికారులు లేకపోవడముతో ఆలయ అభివృద్ధి విషయంలో ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారంలో స్వంత నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని తెలిపారు. తరుచుగా ఆలయంలో పలు సమస్యలు ఏర్పడినప్పుడు సత్వరమే వాటి పరిష్కారం జరుగక, జాప్యం వల్ల ఆలయ ప్రతిష్ట దెబ్బతినడంతో పాటుగా, భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయన్నారు. కనుక ప్రస్తుతం ఉన్న అధికారి క్యాడర్ పెంచి పూర్తి స్థాయిలో అధికారాలు కల్పించాలని కోరారు. కనీసం మహాశివరాత్రి జాతరకు వేసే రెనోవేశన్ కమిటీ కాల పరిధి 6 మాసాలకు తగ్గకుండా నియమిస్తే, కొంత వరకు మహాశివరాత్రి జాతరకు భక్తుల కొరకు చేయు ఏర్పాట్లలో భాగస్వాములు కాగలుగుతారన్నారు. అంతే కాకుండా మహాశివరాత్రి జాతర అనంతరం జరిగే శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి కళ్యాణం, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం తదితర పండుగలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఏర్పాట్లు చేయుటలో రెనోవేశన్ కమీటి వారి వంతు కృషి చేసే అవకాశం ఉంటుంధన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. ప్రతి సంవత్సరం మొక్కుబడిగా వారం రోజుల కొరకు రెనవేశన్ కమిటీ వేస్తున్నారని, రెనేవేశన్ కమిటీ వచ్చేవరకే అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారన్నారు. రెనేవేషన్ కమిటీ మొక్కుబడిగా వేసినట్లు అగుచుండెనని, మొక్కుబడిగా కాకుండా ముందుగానే కమిటీ వేయాలని, 6 మాసాలకు తగ్గకుండా కమిటీకి కాల పరిమితి ఉండాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కోరారు.

# ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం

## - రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ముదిరాజులు సత్తా చాటాలి

## - గజ సింగవరంలో ముదిరాజుల చైతన్య సభ - ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు

**సూర్య గంభీరావుపేట**

ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం గజ సింగవరంలో ముదిరాజ్ చైతన్య సభ నిర్వహించారు. ఈ సమావేశానికి గజ సింగవరం ముదిరాజ్ సంఘ అధ్యక్షులు రాయలింగు వెంకటి, బోయిని నరసయ్య, జజ్జరి శంకర్‌లు సంయుక్తంగా అధ్యక్ష వహించగా మండల శాఖ అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ సమన్వయ పరిచారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజులు ఐక్యతగా ఉండి వార్డు మెంబర్



నుండి మొదలు జడ్పిటిసి వరకు సత్తా చాటాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన ముదిరాజు లను బీసీడీ నుంచి బీసీ ఏ మార్చుతామని ఇచ్చిన మాటను అమలు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.ముదిరాజ్ సంఘం జిల్లా ఎన్నికలలో గంభీరావుపేట మండలం ఏకతాటిపై కచ్చి అనుకున్న వ్యక్తిని జిల్లా అధ్యక్షులుగా గెలిపించుకున్నారని అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా శివంది దేవేందర్‌ను జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్‌లను ఎన్నుకోవడం హర్షనీయమన్నారు. ఇద్దరూ జిల్లా పదవులకు ఎన్నుకోవడం పట్ల వారికి పర్శ హన్మాండ్లు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. గజ సింగవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శిలను శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, నాయకులు రాయలింగు వెంకటయ్య, బోయిని నర్సయ్య, జజ్జరి శంకర్, క్యాషియర్ తోకల దేవదాసు, ఉపాధ్యక్షులు ఆనందం, నాయకులు అరిగె రమేష్, నారాయణ, జజ్జరి రమేష్,శంకర్, మహేష్,కొమురయ్య, దేవయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి చిత్త శుద్ధి నిరూపించుకోవాలి

## - జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు - ప్రశ్నించే గొంతులపై కేసులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, ఇల్లంతకుంట**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. ఆదివారంమండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి బీఆర్ఎస్ కార్యాల యంపై కాంగ్రెస్ గుండాల దాడి సరికాదన్నారు. ఒక పక్కా రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరుగుతుంటే కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం దాడులకు తెగబడుతొందని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై పోలీసుల సమక్షంలోనే



కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయినటువంటి ఎన్ ఏస్ యు ఐ కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేయడం దాష్టికమని, కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారని,ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు గుండాగిరి అని, రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశంలో ప్రజలకు, ప్రతిపక్ష నాయకులకు రక్షణ లేకుండా పోతుందని మాట్లాడుతుంటే, తెలంగాణ లో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతు న్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చకుండా ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం సరికాదన్నారు.గత 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ కార్యాలయా లపై దాడులు చేసిన ఆనవాళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు.తాము పదేళ్ళలో ఏ ఒక్క రోజు కూడా కాంగ్రెస్ నాయకులపై, కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపై దాడులు చేయలేదని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,సావనపెల్లి అనిల్, మెరుగు రాజు, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీని బలోపేతానికి కృషి చేస్తా

## - వేములవాడ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించడంపై బుర్ర శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్ వి ఎస్ సుభాష్, గోపు బాలరాజు, సహకరించిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.దాదాపు రెండు దశాబ్దాలుగా భారతీయ జనతాపార్టీలో పనిచేస్తున్న నాకు పార్టీ మండల అధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు అధిష్టానానికి విధేయుడైన అర్బన్ మండలంలోని నాయ కులు, కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని పేర్కొ న్నారు. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో అందరి సహకారంతో మండలంలో అత్యధిక స్థానాలను గెలవడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

# ప్రియుని ఇంటి ముందు యువతి బైఠాయింపు

**సూర్య తంగళ్లపల్లి**



ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ప్రియుని ఇంటి ముందు బైఠాయించింది.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలానికి చెందిన యువతి తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామానికి చెందిన కంకణాల సాగర్ ఇంస్టాగ్రామ్‌లో ఏర్పడిన పరిచయం తోటి నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని తెలిపింది. అమ్మాయికి పెద్దలు వివాహ సంబంధాలు చూస్తుండగా సాగర్‌తో ఆ విషయం చెప్పి,పెళ్లి చేసుకుందామని ఇంట్లో వాళ్లకు చెప్పాలని అడగగా ముఖం చాటేశాడని పేర్కొంది.ఫోన్ చేస్తే ఫోన్ బ్లాక్‌లో పెట్టాడని అందుకే ఇంటి ముందు వచ్చి బైఠాయించానాని వెల్లడించింది. విషయం తెలుసుకు న్న తంగళ్ళపల్లి ఎస్సై ఎస్ఐ రామ్మోహన్,సఖి సెంటర్ అధికారిని సరిత సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలుని సముదాయించారు.అనంతరం ఆమె వారి బంధువులతో కలిసి ప్రియునుపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

## - వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

**సూర్య గంభీరావుపేట**



స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహా నికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహ స్థాపకులు జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఆయన చూపిన మార్గంలో అందరూ పయనించాలని అన్నారు. వివేకానంద సూక్తులు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని యువతి యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్మించుకోవాలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మంచి వ్యక్తిత్వాన్ని ప్రతి ఒక్కరు అలవ ర్చుకొని అంది వచ్చిన మంచి అవకాశాలతో మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గంట అశోక్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పిట్లా బాబు, కిషన్ రావు, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్, లక్షింపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య-కోరుట్ల**

ప్రతి విద్యార్థి వివేకానందుడినీ ఆదర్శంగా తీసుకొని కుల మతాలకు అతీతంగా మంచి మార్గంలో నడుస్తూ మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నత విద్యను అభ్యసించి వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్నితో ప్రారంభించారు.ముందుగా చిన్నారుల నృత్య ప్రదర్శనతో ప్రారంభమైయోగ్యాప్, వివేకానందుని వేషధారణతో భారతీయ సాంస్కృతిక వైభవాన్ని



హైందవమత కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అతని జీవిత చరిత్రను నాటక రూపంలో చేసినచిన్నారులు ఎంతగానో అలరించారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలను ఆచరణలను విద్యార్థులు యువత పాటించాలని అలాగే సనాతన ధర్మ గొప్పతనాన్ని వివేకానందుడు విదేశాలలో చూయించిన మన సంస్కృతి సాంప్రదాయాల విలువలు బంధాలను, కులమతాలకు అతీతంగా మంచి మనుషులుగా ఎలా ఉండాలో మంచి మనుషులుగా ఉండి గొప్ప మనుషులుగా ఎలా కావాలో తెలిపారు. వివేకానందుని ఆదర్శం తోనే దేశంలోనే విద్యా భారతి పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని ఇప్పుడు దేశంలో కొన్ని వందల శిశు మందిరాలు యువతకు మంచి విలువలు నేర్పుతూ మంచి మార్గంలో వెళ్లేలా కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్, శ్రీ రెడ్డి గారి హరిస్మరణ రెడ్డి, బొడ్ల శ్రీనివాస్ వేముల రవికిరణ్, రాజ గంగాధర్, నీలి శ్రీనివాస్ ఆచార్య బృందం సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభినయ కళానికేతన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందకు ఘన నివాళులు

**- వివిధ రంగాల వారికి పురస్కారాలు**

**సూర్య జగిత్యాల**

అభినయ కళానికేతన్ జగిత్యాల జిల్లా నిర్వాహకులు, కళాకారుడు కొమురవెల్లి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 4వ వార్డులో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ చైర్ పర్సన్ డా. బోగా శ్రావణి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావత్ వసంత చేతులమీదుగా పురస్కారములందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలకు కళాకారులకు, సాహితీ వేత్తలకు జగిత్యాల నిలయం అని, గత నాలుగు దశాబ్దాలుగా, కొమురవెల్లి లక్ష్మి నారాయణ ఒక కళాకారుడిగా అందరి మన్ననాలు పొందుతున్నారని అన్నారు. తన తల్లితండ్రుల పేరిట



స్వామి వివేకానంద విగ్రహాన్ని నెలకొల్పి, ప్రతీ సంవత్సరం గత 15 సంవత్సరాలుగా జనవరి 12న స్వామి వివేకాందను స్మరించుకుంటూ, స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, వివిధ రంగాలలో సేవలందించిన వారికి పురస్కారాలందించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అభినయకళానికేతన్ వివేకానంద సేవాసమితి పేరిట స్వామి వివేకానంద పురస్కారాలను సీనియర్ న్యాయవాది ముదుగంటి జనార్ధన్ రెడ్డి, జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు, అడ్లూరి వసంత, బాస్కెట్ బాల్ క్రీడాకారిణిలు వడ్డెపల్లి సుధన్వి, టీ. సంజన, సినిమా, దర్శకత్వంలో రాజ్ నరేంద్ర, సప గేయ రచయిత టి.మురళి మధు, సామాజిక సేవలో డా. గాజోజు రాజగోపాలచారితో పాటుగా, రిటైర్డ్ ఏఎస్ఐ సంగని సుభాష్, బాక్సింగ్ విభాగంలో కె. తేజస్విని, సాహితీ రంగంలో డా. కె లక్ష్మినారాయణ, మున్సిపల్ కార్మికుడు కోంఢ్రి రవి, హెూమ్ గార్డ్ చింత శ్రీనివాస్ లకు మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు కొమురవెల్లి లక్ష్మినారాయణ, ముదుగంటి రవీందర్ రెడ్డి, న్యాయవాది రవీందర్ గౌడ్, నాగేందర్ తదితర సభ్యులు పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# అలిశెట్టి రచనలు అక్షర కర దీపికలు

**- జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ రచనలు అక్షర కర దీపికలని, ఆయన సాహిత్యం సమాజ చైతన్యాన్ని కోరిందని జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంగడి బజార్ వద్ద అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బల్దియా చైర్ పర్సన్ మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ కవితలు అందరికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కవితా రచయితలో ముఖ్యులుగా అలిశెట్టి ప్రభాకర్ ఉంటారని అన్నారు. వీరి కవితలు సమాజానికి మేలు



చేసేవిగా అలాగే వారిని ఆలోచింపజేసే విధంగా ఉండేవన్నారు. వీరి కవితలకు ప్రభావితమైన ప్రజలు మంచి మార్గంలో నడుచుకొని పలువురికి మార్గదర్శకాలుగా ఉన్నారని అన్నారు. అలిశెట్టి ప్రభాకర్ అక్షర సూర్యుడుగా అతను రాసిన కవితలు చాలామందిని ప్రభావితం చేశాయని అదే విధంగా అతను తీసిన ఫోటోలు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ గంగాధర్, ఉపాధ్యక్షుడు భోగ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, సహాయ కార్యదర్శి మానపురి మహేష్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్, డైరక్టర్లు మంచాల జమున, కొప్పు సందీప్, సాంబారి కళావతి, పోపా జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, కస్తూరి రాంబాబు, సిరిపురపు జితేందర్, వొల్లాల గంగాధర్, ఆకుబత్తిని శ్రీనివాస్, ఎలిగేటి నర్సయ్య, మంచాల శ్రీనివాస్, కుడిక్యాల సర్వేశ్వర్ ఆకుబత్తిని జయంత్, సింగం పద్మ పలువురు నాయకులు తదితులున్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య మల్లాపూర్**

స్వామి వివేకానంద 162 జయంతిని మండలంలోని మోగిలిపేట్ గ్రామంలో యంగ్ టైగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల లవకుమార్, ముత్యాల ప్రవీణ్, వంగ హరీష్, గోల్కొండ పవన్, నర్సయ్య, మామిడాల భారత్, దరిపెల్లి సహాదేవ్, దేవ రవి తదితరులు పాల్గొన్నారు.

## బస్‌స్టాండ్‌లో మహిళకు తీవ్ర అస్వస్థత

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఆర్టీసి బస్ స్టాండ్‌లో శనివారం రాత్రి ఓ మహిళ తీవ్ర అస్వస్థతకు గురికాగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మల్లాపూర్ మండలం సిర్పూర్‌కు చెందిన మమత అనే మహిళ సంక్రాంతి పండగ సెలవులకి తన కూతురును గోదావరిఖనిలో హాస్టల్ నుండి తన స్వగ్రామంకు వస్తుండగా బస్‌లలో కిక్కిరిసిన ప్రయాణికుల మధ్య ప్రయాణం చేసి ఊపిరాడక జగిత్యాల కొత్త బస్‌స్టాండ్‌లో తీవ్ర అస్వస్థతకు గురయ్యింది. స్థానికులు 108కు సమాచారం అందించగా వారు మహిళకు సిపిఆర్ చేసి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కొద్దిరోజులుగా బస్సుల్లో ప్రయాణికులు క్రిక్కిరిసి ఉంటున్నా ఆర్టీసీ అధికారులు బస్సుల సంఖ్య పెంచడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో విశ్వ శాంతి ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి చదివిన విద్యార్థుల 21 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు చిన్న నాటి జ్ఞాపకాలు పంచుకున్నారు.తమను ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సన్మానించారు.బాల్యం,విద్యాబ్యాసం గురించి అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుంభాల శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల గంగరాజం,దాసరి రామస్వామి, పారిపెల్లి శ్రవణ్,గుర్రాల సాయి కృష్ణ,నిమిషకవి శేఖర్, విద్యార్థిని విద్యార్థులు లాల్చావుల రాజేష్ యాదవ్,కడకుంట్ల అభయ్ రాజ్,సభిల్,సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను సుందరీకరించడం మనందరి బాధ్యత

**- కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ**


**సూర్య-కోరుట్ల**



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని డివైడర్ల మధ్యలో గల చెట్లు బలంగా ఉండడానికి కొరకు మున్సిపల్ కార్మికులతో ఎర్ర మట్టి పోయించడం జరుగుచున్నది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మూడవ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో గల డివైడర్ల మధ్యలో చెట్లు ఎంతో సుందరికరంగా ఉంచాలని అదేవిధంగా ప్రతినిత్యం చెట్లకు చెట్ల మందులు చల్లుతూ అవసరమైన నీటిని చెట్లకు అందిస్తూ పరిశుభ్రంగా పచ్చగా సుందరీకరంగా ఉంచడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ జవాన్లు చిట్యాల గంగ రాజం, చిట్యాల రమేష్, లంక రాజేష్, చిట్యాల రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని మహాత్మ విద్యానికేతన్ హైస్కూల్ 2011- 12 పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పట్టణ శివారులోని మామిడి తోటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటిప్పటి స్మృతులను అల్లరి చేష్టలను చిలిపి గుర్తులను నెమరు వేసుకున్నారు. అలాగే ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# లైన్స్ క్లబ్‌ల సేవలు అమోఘం

## -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి రీజియన్‌లోని లైన్స్ క్లబ్‌ల సేవలు అమోఘమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ రంగాపూర్ వద్ద గల ఆర్కే గార్డెన్లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ ఈ రీజియన్ లో 14 లైన్స్ క్లబ్లు ఉన్నాయని ఆ క్లబ్‌లు ప్రజా సేవలో పాల్గొని ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీదలను గుర్తించి వారికి సేవలు అందించడం వారికి ఆర్థిక సహాయం మరియు ఇతర ఇతర సేవలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మంథని, కమాన్ పూర్, గోదావరిఖని, ధర్మారం, సుల్తానాబాద్, సెంటినరీ కాలనీ, పెద్దపల్లి పట్టణం, తదితర ప్రాంతాల్లో లైన్స్ క్లబ్ లో చురుకుగా కొనసాగుతూ ఉండడం హర్ష



నియమని పేర్కొన్నారు. కాగా ఆయా క్లబ్ ల కార్యదర్శులు అధ్యక్షులు తమ వంతుగా సహాయ సహకారాలు చేస్తూ ముందుకు కొనసాగుతున్నారని అలాగే పార్థివ దేహాలను ఆస్పత్రులకు ఇవ్వడంలో లైన్స్ క్లబ్ వారు కీలకపాత్ర వహిస్తున్నారని. నేత్రదానాలకు ప్రోత్సహిస్తూ నేత్రాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. ఇది రీజియన్ సమావేశం రీజియన్ చైర్పర్సన్ వేల్పురి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు డాక్టర్ టి.వెంకటేశ్వరరావు, డాక్టర్ విజయ, ప్రమోద్ కుమార్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి లైన్స్ మల్టిపుల్ చైర్ పర్సన్ హనుమాన్ల రాజిరెడ్డి, కీనోట్ స్పీకర్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ వేల్పురి సుప్రియ సెక్రటరీ చంద్రగిరి వంశీ రాజ్, రీజన్ మీ ద చైర్ పర్సన్ బండ బాబు రావు, రీజియన్ మేట్ కో చైర్పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్, అల్లంకి శ్రీనివాస్, వంగల వెంకటరమణ, భక్తుల రమేష్ కోశాధికారులు గుజ్జుల కుమార్, కంకటి శ్రీనివాస్, మాస్టర్ సాఫ్ సెర్మని ఎం గంగాధర్, ఎస్ వెంకటేశ్వర్లు ట్రెజరర్ డాక్టర్ వినోద్ కుమార్, తాటికొండ కార్యదర్శి కానపర్తి అనిల్ చారితో పాటు కమాన్ పూర్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ సాన రామకృష్ణారెడ్డి లైన్ నల్లవెల్లి శంకర్‌తో పాటు మల్లిమూరి శ్రీనివాస్,గంట వెంకట రమణారెడ్డి, డాక్టర్ శరణ్య, మేకల మారుతి, జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విధ్యార్థులకు వివేకానంద యూత్ ఆద్వర్యంలో ఆదివారం పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. వివేకానంద యూత్ సేవలను పలువురు కొనియాడారు. స్వామీ వివేకానంద 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమా లలు వేశారు. కార్యక్రమంలో ఈకార్యక్రమంలో మేకల విజయ్ కుమార్, నారాయణదాసు. అశోక్, పడాల రాజయ్య, పిడుగు కనుకయ్య, గాండ్ల రాజయ్య, మేకల భాస్కర్, సోగాల కొమురయ్య, మేకల వంశీకృష్ణ, కాంపె ల్లి చంద్రయ్య, వివేకానంద యూత్ సభ్యులు జంగిలి శేఖర్, పిడుగు చందు, పడాల నరేష్, తోట వెంకన్న, పిడుగు రాజు, పిడుగు కిషోర్, కలవెన వెంకటేష్, కోలిపాక మహేష్, గుంటి పెల్లి ప్రశాంత్, పెద్దపల్లి సతీష్, బొడ్డుపెల్లి రవి, తికుట్ల సురేష్, దామెరకొండ సంతోష్, గురిజాల అఖిల్, సంజయ్, మూల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా స్వామి వివేకానందుని జయంతి వేడుకలు

**సూర్య మంథని**



మంథని పట్టణంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహ ఫౌండర్ మరియు చైర్మన్ దిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గారిని యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని, ఆయన మార్గంలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది. హిందూ మతం యొక్క గొప్పతనం ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని, ఆయన మరణించినా ఇప్పటికీ కూడా ఆయన భావాలు, ఆయన ఆలోచనలు మన అందర్నీ మేలు కలుపుతాయని అన్నారు. స్వామి వివేకానంద గారి విగ్రహాన్ని మంథనిలో నేను పెట్టించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని దిగంబర్ తెలియజేశారు. ఆయన పుట్టిన టువంటి భారతదేశంలో నేను కూడా పుట్టడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రగోతం రెడ్డి, సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బోగోజు శ్రీనివాస్, కనుకుంట్ల స్వామి, సబ్బని సంతోష్, హర్షవర్ధన్, సంతోష్, అజయ్, అరవింద్, సాయి, లక్షిత్, విశాల్, లిఖిత్, విష్ణు, సూర్య, మని, చరణ్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్‌గా ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్‌గా అల్లంకి లచ్చయ్య ఎన్నిక కావడం పట్ల 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు హర్షం వ్యక్తం చేశారు. డిస్ట్రిక్ట్ వి 107 ఏ 2025 సంవత్సరపు నూతన కమిటీలో ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తూ కార్మికులతో అధికారులతో కార్మిక సంఘాల నాయకులతో సత్సంబం ధాలను కొనసా గిస్తూ సంస్థ పురోగతికి కృషిచేసి ఉద్యోగ ఉద్యోగ విరమణ పొందారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూ మరొకవైపు గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఫౌండర్‌గా కొనసాగుకుంటూ పత్రిక రంగంలో పేరు ప్రఖ్యాతలు సాధిం చారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ప్రభుత్వానికి సింగరేణి రూ. 88.55 కోట్ల డివిడెండ్ చెల్లింపు

### - రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందజేసిన సీఎండీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



2023-24 ఆర్థిక సంవత్స రానికిగాను రాష్ట్ర ప్రభుత్వా నికి సింగరేణి కాలరీస్ 88,55,99,147 రూపాయల డివిడెండ్‌ను చెల్లించింది. ఈ మేరకు డివిడెండ్ చెక్కును సింగరేణి సీఎండీ నేనావత్ బలరామ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి శనివారం రాత్రి అందజేశారు. సింగరేణి కాలరీస్ చెల్లింపు మూలధనం(పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్)లో 10 శాతాన్ని డివిడెంట్‌గా చెల్లించాలని నిర్ణయిం చారు. ఈ మొత్తం సుమారు రూ.173 కోట్లు కాగా సింగరేణిలో 51 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇందులో నుంచి రూ.88.55 కోట్ల రూపాయలను డివిడెండ్‌గా చెల్లించడం జరిగింది. సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలు తీర్చుతూ లాభాలను ఆర్జిస్తూ కార్మికులకు లాభాల వాటా చెల్లించడమే కాకుండా ప్రతీ ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్‌లు చెల్లించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బోధన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇంధనశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. యువత స్వామి వివేకానంద మార్గదర్శనలో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పలువురు అన్నారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, పురెల్ల దిలీప్, ఉప్పుల కుమార్, సిరిపురం రమేష్, సాయి, చల్ల శ్రవణ్, సాయి, వేణు, అనిల్, శ్రావణ్, క్రాంతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పలువురిని పట్టుకుని అరెస్టు చేసినట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపారు. కునారం గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని ఖచ్చితమైన సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేయగా కొద్దిమంది పేకాట ఆడుతూ మమ్ములను గమనించి పారిపోయే ప్రయత్నం చేయగా ఆరుగురు వ్యక్తులను పట్టుకోగా మిగతావారు పారిపోయారని ఎస్సై తెలిపారు. గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన మున్నాం శంకర్, రామగిరి మండలం నాగేపల్లె గ్రామానికి చెందిన బొల్లంపల్లి రాజు, పుట్ట కార్తిక్ లు, మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన నస్కూరి సందీప్, కునారం గ్రామానికి చెందిన నారగోని శ్రీనివాస్, ముడుసు రాజు లు ఆడుతుండగా దాడి చేసి వారిని పట్టుకోగా వారి వద్ద రూ 41,670 రూపాయలు లబ్యమైనట్లు తెలిపారు. అదేవిధంగా వారి వద్ద 7 మొబైల్ ఫోన్లు, మూడు మోటర్ సైకిల్‌లను సీజ్ చేసినట్టు ఎస్సై వెంకటేష్ వివరించారు. ఈ దాడితో నంద్యాల కానిస్టేబుల్ లక్ష్మణ్, రవి శ్రీ, రాజ్ వినుస్టర్ పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు, విజేతలకు బహుమతులు

**సూర్య జూలపల్లి**



మండలంలోని పెద్దాపూర్ గ్రామం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెళ్ల లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో యువతులు,మహిళలు సుమారు 40 మంది పాల్గొని అత్యంత సుందరంగా కళాత్మకంగా ముగ్గులు వేసి అబ్బురపరిచారు. పోటీల్లో మొదటి బహుమతి డిన్నర్ సెట్ బొజ్జ లాస్య,రెండవ బహుమతి మల్యాపురం శిరీష హాట్ బాక్స్ సెట్, మూడవ బహుమతి గడ్డమీది భాగ్య వెండి మంగళ హారతులు గెలుపొందగా నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తొగరు శ్రీనివాస్, తీగల అశోక్,కల్లపెల్లి ఉమేందర్,దాడి రవీందర్,గడ్డమీది నరేష్,వెంకటేశం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ

**సూర్య,యైటింక్లైన్ కాలనీ**



వివేకానంద జయంతి సందర్భంగా పిల్లలకు వివేకానంద జీవితం చరిత్ర పుస్తకాలు పంపిన చేసి వారీ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. EVS NGOS FOUNDATION చైర్మన్ ఇరికి మహేష్ మాట్లాడుతూ వివేకానంద భారతీయ ఆణిముత్యం మువతకు సుప్రీమ్ హీరో ఆయన మాటలు తూటాలు కంటే వేగంగా ప్రయాణిస్తున్న అంతకు మించి వేగంతో మన ఆలోచనలు మార్చి వేశాడు. కవిత్వం, గీసినా బొమ్మలు, రచనలు జనం కోసమే అనుకున్నాడు, తెలంగాణ రాష్ట్రంలో పుట్టినందు కేమో ఆరోజులో అలిశెటికి రావలసిన గుర్తింపు, గౌరవం రాలేదు కానీ నీమరణం చివరి చరణం కాలేదు కాదు కూడా జోహారు అలిశెటి ప్రభాకర్ జోహారు పౌండేషన్ సభ్యులు బాదె రాజలింగం, మడిపెల్లి సాగర్, దాసరంపు వెంకట స్వామి, యుండి.ముజమిలుదీన్, ముత్యాల బాలయ్య, సత్యయ పాల్గొన్నారు.

# హిందూధర్మం మహోన్నతమైన జాతీయ జీవన విధానం

## - జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి

**సూర్య, రాయికల్**

సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ హిందువు త్రికరణ శుద్ధిగా పని చేయాలని జిల్లా ధర్మ జాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి,జిల్లా గోసేవ ప్రముఖ్ భీరెల్లి సంతోష్ అన్నారు. రాయికల్ రామాజీపేట్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఉత్సవం, వివేకానంద జయంతి, శాఖల వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధాన వ్యక్తులు గా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్.సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా,నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వేద, పురాణ,ఇతిహాసాలలో సనాతన ధర్మ సంస్కృతి లో ఎక్కడా కూడా కుల ప్రస్తావన,వివక్ష లేదని వీటన్నింటిలో ఆచరణాత్మకమైన సామాజిక సమరసత ఇమిడి వుందని అన్నారు. హిందువుల అనైక్యత వలన వేల సంవత్సరాలు విదేశీయులు పరిపాలించారని, ప్రస్తుత వర్తమానంలో హిందు లందరు కులాలకు,రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా వుండి సనాతన ధర్మ పరిరక్షణకై పని చేయాలని లేనిచో,కుహానా లౌకిక వాదులు తమ



స్వార్థం కోసం హిందువుల మనుగడే కే ప్రమాదం సంభవింపజేసే ప్రమాదం వుందని అన్నారు. ప్రపంచంలోనే లోకా సమస్తా సుఖినో భవంతు,సర్వే జనా సుఖినోభవంతు అని ఆచరించే ఏకైక ధర్మం సనాతన ధర్మమని అన్నారు. విదేశీయులు,విధర్మీయులు మన సంస్కృతిని కొంతవరకు విచ్ఛిన్నం చేసారని, ప్రస్థుతం కులాలు, మూఢాచారాల పేరుతో విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు,కుతంత్రాలు చేస్తున్నాయని అన్నారు. దశాబ్దాల క్రితం ప్రపంచం ముందర భారతదేశం మోకరిల్లే పరిస్థితులు ఉండేటివని ప్రస్తుతం భారతదేశం ముందర ప్రపంచ దేశాలు మోకరిల్లే పరిస్థితులు వచ్చాయని దీనంతటికి కారణం భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా తయారు కావడంతో నేనని అన్నారు. సంఘే శక్తి కలౌ యుగే అన్నట్లుగా సంఘటితంగా కలిసి ఉండకుంటే రాబోయే రోజుల్లో హిందువుల మనుగడకు, ఉనికికే ప్రమాదమని, మనమెంత సంపాదించినా, ఆస్తి అంతస్తులున్నా అవి మనల్ని కాపాడలేవని కులాలకు, రాజకీయాలకు అతీ తంగా ఉండగలిగే మన ఐక్యతే మనల్ని కాపాడుతుందని అన్నారు. సంక్రాంతి అంటే మార్పు అని దీని స్ఫూర్తితో మనలో మంచి మార్పురావాలని అన్నారు, వివేకానంద జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో ఆశయ సాధనల తో సంఘం సనాతన ధర్మంలో పేర్కొన్న వాటి ఆధారంగా భారతదేశం విశ్వాసులు స్థానం అధిరోహించడానికి పని చేస్తుందని వారు అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా స్వయం సేవకులతో రాయికల్‌లో ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ జితేందర్ రెడ్డి,రామాజీపేట్‌లో ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్యలు శారీరక ప్రయోగాలు చేపించారు. ప్రార్థన అనంతరం సంక్రాంతి ప్రత్యేక మిఠాయి బెల్లం నువ్వుల ముద్దలను ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్,కుర్మ మల్లారెడ్డి,తోపారపు రవీందర్,కుర్ర శ్రీనివాస్,చెంగలి మహేష్,గన్నవరం గంగాధర్, రాజేశం,సామల్ల సతీష్,వీరబత్తిని శంకర్, పటేల్ రాము,కంటె భూమేష్,ఇద్దం గంగారెడ్డి, సూర సాయి,స్వయం సేవకులు పాల్గొన్నారు.

## రూ.4 లక్షల ప్రొసీడింగ్ కాపీ అందజేత

**సూర్య మల్లాపూర్**



మల్లాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికై రూ.4లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు కాగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పద్మశాలి సంఘ సభ్యులకు ఆదివారం ప్రొసీడింగ్ కాపీ అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎంపి లాడ్స్ కేటాయిస్తున్నారని అన్నారు. భారత ప్రధాని మోడి నేతృత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి వివరించాలని ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేసి స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపొందేలా కార్యాచరణ వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కెరి రాజుకుమార్, శక్తి కేంద్రం ఇంచార్జి కనుక రాకేష్, మొరపు జలపతి, బూత్ అధ్యక్షులు మనోజ్ కుమార్, ఎర్ర రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్, ఉపాధ్యక్షులు చిప్ప భరత్, పోతు సురేష్, చిప్ప రాజం, చిప్ప లక్ష్మణ్ చింతకింది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక జన్మదిన వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ శుభాకాంక్షలను తెలియ జేస్తూ, మున్ముందు పార్టీ కి దేశ ప్రజలకు వారి సేవలు అవసరమని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మ్యాకల నర్సయ్య, ఏలేటి మహిపాల్ రెడ్డి,ఎంబేరి నాగభూషణం,పుప్పాల ప్రభాకర్, రియాజ్, ముజబిత్, బుస రాజేష్, ముల్కప్రసాద్, నల్ల రామరాజ్,చిట్యాల అశోక్ పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యుల సమీక్ష సమావేశంలో బి అర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పైన అనుచిత ప్రవర్తనకు నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎమ్మెల్యే డా.సంజ య్ కుమార్‌పై వ్యక్తి గతంగా ఆరోపణలు చేయటంపై కౌశిక్ రెడ్డిని చట్ట పరంగా శిక్షించాలని పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## తహశీల్దార్ ను పరామర్శించిన పేట భాస్కర్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల తహశీల్దార్, రచయిత ఇట్యాల కిషన్ తండ్రి ఇట్యాల వెంకటయ్య ఈమధ్యనే మృతి చెందగా ఆదివారం తన స్వంత గ్రామమైన ఓదెల మండలం కనగర్తిలో జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ స్థానిక సిపిఐ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మృతి చెందిన ఇట్యాల వెంకటయ్య రైతు సంఘం నేతగా కనగర్తి ప్రాంతంలో సుపరిచితుడని తండ్రి ఆశయాలు పునుకుపుచ్చుకొని ఎదిగిన తహశీల్దార్ ఇట్యాల కిషన్ రచయితగా రచించిన 'ధరణి కథలు'లను ఈసందర్భంగా ఆవిష్కరించడం అభినందనీయమని పేట భాస్కర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, రామిల్ల రాంబాబు, సాంబారి మహేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు

**సూర్య -కోరుట్ల**



జాతీయ యువ జన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో పద్మశాలి కళ్యాణ భవనం లో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్, గౌతమ్ హై స్కూల్, సిద్ధార్థ విద్యాలయం, లిటిల్ జీనియస్ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, సాయి జీనియస్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేషం, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, న్యాయ నిర్ణేతలుగా తాటికొండ విశాల్, సంకె మహేష్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కార్యదర్శి జిల్లా ధనంజయ, జిల్లా నాయకులు ముల్క ప్రసాద్, సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రామచందర్,యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విగ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ కుమార్, కటుకం శివకుమార్, బాసని రాజు, బైరి ఆనంద్, సంఘ నాయకులు రుద్ర సురేష్, గుంటుక ప్రశాంత్, మ్యాకల గంగా ప్రసాద్, జిగిజర్ల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠాను పట్టుకుంటాం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని నాలుగు షాపుల్లోనూ, కొడిమ్యాల పుడూరులోనూ అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా దొంగతనాలకు పాల్పడిందని జగిత్యాల పట్టణ సిఐ వేణు గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే ముఠా కరీంనగర్ కమిషనరేట్‌లోని గంగాధర మండలంలో కూడా దొంగతనాలు చేసిందన్నారు. జగిత్యాల పట్టణంలో నాలుగు షెటర్లలో లిఫ్ట్ చేసి దొంగతనం చేసిన సొమ్ము మొత్తం23,300. దీనిపై జగిత్యాల పట్టణంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని వివరించారు. పోలీసులు తక్షణం స్పందించి పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో ఈ ముఠా జగిత్యాల పట్టణం దాటి వెళ్లిపోయి పోతూ పోతూ కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో ఒక సెంటర్ లిఫ్టింగ్, కరీంనగర్ కమిషనరేట్ గంగాధరలో ఇంకొక షట్టర్ లిఫ్టింగ్ దొంగతనానికి పాల్పడిందన్నారు. ఈ దొంగల ముఠాను పట్టుకోవడానిక పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది త్వరలోనే నిందితులను పట్టుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు సకాలంలో స్పందించకుంటే ఈ ముఠా ఇంకా కొన్ని షాపులో దొంగతనాలకు పాల్పడేది. ఈ సంఘటనకు ముందు నిజాంబాద్ కమిషనరేట్ లోని నిజాంబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోనూ, డిచ్పల్లి పోలీస్ స్టేషన్లోనూ కూడా ఈ ముఠా దొంగతనాలు చేసింది. సైబరాబాద్ కమిషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్లోనూ, ఆర్సీపురం పోలీస్ స్టేషన్లోను ఇదే గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడింది అన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**సూర్య బీర్పూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యుల సమీక్ష సమావేశంలో బి అర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పైన అనుచిత ప్రవర్తనకు నిరసనగా జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో కొల్వాయిలో వద్ద పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారపాక రమేష్,గాజర్ల రాంచందర్ గౌడ్,ఎడ్ల సుషిణ్,శీలం రమేష్, అడేపు రవి కుమార్,శీలం రవి, సదాల అశోక్, మోతుకురి సతీష్,నూర వినోద్,ఎనగందుల మహేష్,పసుల మహేష్, గాజర్ల ప్రభాకర్, తుపాకుల లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

## గోదాదేవి రంగనాయకుల కళ్యాణంలో పాల్గొన్న నవీన్ కుమార్

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ గడి బురు జు వద్ద గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివా రం గోదాదేవి రంగనాయకుల కళ్యాణం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయన వెంట బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు, బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, సీనియర్ నాయకులు గిన్నెల అశోక్, వడ్లకొండ శ్రీనివాస్, రవీందర్, రాహుల్, తిరుమల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల బీజేపీ కార్యాలయంలో వివేకానంద జయంతి వేడుక

**సూర్య,ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్,జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ, సీనియర్ నాయకులు మేకల మల్లేశం, అమ్ముల అశోక్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల నాయకులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, లంకోజు చంద్రం, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, దూది సుధీర్ రెడ్డి, అంబటి ప్రసాద్ పినీకాశి అనిల్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్థానిక 42వ డివిజన్‌లో వావిలాలపల్లి రామాలయం టెంపుల్‌లో ఘనంగా శ్రీ గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.వేద పండితులు శ్రీమాన్ భారత కుమార చారి, ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు చేతుల మీదుగా ఎంతో భక్తశ్రద్ధలతో నిర్వహించారు. 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. గోదా రంగనాథుల కళ్యాణం చేసుకోవడం ద్వారా స్వామి వారి కృప కటాక్షాలు మన అందరి పై ఉంటాయి అని సంస్థ పీడా దోషాలు







అన్ని తొలగి పోతాయి అని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉండాలని ఈ గోధా కళ్యాణం చేసుకోవడం జరుగుతుంది అని ప్రధాన పూజారి వేద పండితులు శ్రీమాన్ భారత కుమారచార్యులు అన్నారు.రామాలయం టెంపుల్ ప్రెసిడెంట్ అశోక్ రావు మాట్లాడుతూ మా దేవాలయం లో గత 27 సంవత్సరాలు గా ఈ ధనుర్మాసం 30 రోజులు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ సీతా రామచంద్ర స్వామి వారిని ప్రతి రోజు ఉదయం పూజలు చేయడం దాని తోపాటు ఈరోజు నా ప్రతి సంవత్సరం శ్రీ గొద రంగనాధుల కళ్యాణం ఆలయ కమిటీ ద్వారా చాలా అగరంగా వైభవంగా జరిపించి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నీ ఏర్పాట్లు చేశాము అని ఆయన అన్నారు. ఈ స్వామి వారి కళ్యాణం చేసుకోవడం కోసం డివిజన్ నుంచి 1000 మంది భక్తుల వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది అని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ యం అశోక్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలమణి ముఖ్య అతిథిగా సతీ సమేతంగా వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. బాలమనికి ఆలయ కమిటీ వారు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ వనజ అశోక్ రావు, ఆలయ ప్రధాన కార్యదర్శి బీవీ రావు, కోశాధికారి సిరికొండ వెంకటేశం, యం.పవన్ రావు, ప్రవీణ్ రావు రమ్య కృష్ణ, రవీందర్ రావు, డా.సంజీవ్ రావు, వెంకట్ రత్నమ్మ, పద్మ, సుమతి, సత్య ప్రియ, సవల్ల దేవేందర్, నరేందర్ రావు, యం.అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రకంగా సంక్రాంతి పండగ అనేక ముఖ్యమైన సంఘటనలతో ముడిపడి ఉంది

**- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు బూర్ల దక్షిణామూర్తి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

చారిత్రకంగా సంక్రాంతి పండుగ అనేక ముఖ్యమైన సంఘటనలతో ముడిపడి ఉందని, ప్రధానంగా సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిని జరుపుకుంటున్నామని, ఈరోజు నుండే పగలు సమయం పెరిగి రాత్రి సమయం తగ్గుతుందని, సూర్యుడు ఉత్తరం వైపు ఉదయించడం ప్రారంభిస్తాడని, అలాగే సూర్యుని ప్రయాణం ప్రారంభాన్ని సూచిస్తుందని, ఈ ఉద్యమాన్ని ఉత్తరాయణం అని కూడా అంటారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జీ తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి సంవత్సరం 6 ప్రధాన పండుగల పేరిట కార్యక్రమాలు చేపడుతుందని, ఇవన్నీ కూడా హిందూ



సాంప్రదాయంలో లోతుగా పాతుకపోయిన ముఖ్యమైన వేడుకలన్నారు. ప్రధానంగామకర సంక్రాంతి చారిత్రక ప్రాముఖ్యత సూర్య భగవానుని చుట్టూ కేంద్రీకృతమై ఉందన్నారు. భారతీయ ఇతర పండుగల మాదిరిగా కాకుండా మకర సంక్రాంతి సూర్య గమనం ఆధారంగా ఉంటుందని, ప్రతి సంవత్సరం జనవరి 14 న స్థిరంగా ఈ పండుగ వస్తుందన్నారు. దేశవ్యాప్తంగా సంక్రాంతి పండుగను విభిన్న పద్ధతులు, పేర్లు, ఆచారాలు, సాంప్రదాయాలతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి సమాజంలోని అన్ని వర్గాలను కలిసిపోయే విధంగా చేస్తుందన్నారు. ఈ పండుగ సందర్భంగా విశిష్టతతో అందించే నువ్వులు, బెల్లం కలయిక ఎంత మధురంగా ఉంటుందో, అంతే మధురంగా సమాజంలోని అన్ని వర్గాలు బేధాభిప్రాయాలు లేకుండా కలిసిపోవాలన్నదే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆకాంక్ష అన్నార.. చీకటి నుంచి వెలుగులోకి, అసత్యం నుండి సత్యం వైపు, మరణం నుంచి అమృతం వైపు ప్రయాణానికి ప్రతీకగా నిలిచే ఇట్టి పవిత్రమైన రోజున భారతీయులు నదులలో పవిత్ర స్నానాలు, ధ్యానాలు చేస్తారన్నారు. మకర సంక్రాంతి వ్యవసాయ సమాజానికి కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. అలాగే ఈ ఋతువులో పకృతి మార్పు చెందుతుందని, జడత్వం నుండి చైతన్యం వైపు మార్పు చెందే దిశలో సంఘ్ కూడా ప్రకృతి మాదిరిగా సమాజంలో మంచి మార్పు చెందాలని ఆశిస్తూ,ఈ సంక్రాంతి పండుగ నుండి సమాజానికి స్ఫూర్తిని అందిస్తుందన్నారు. అనంతరం మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ గురుద్వారా గ్రంధి సర్దార్ జగ్బీర్ సింగ్ ప్రసంగించారు. ఇట్టి ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ బాధ్యులు డాక్టర్ రమణాచారి,ఎలగందుల సత్యనారాయణ, హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, చామ మహేశ్వర్, బాలరాజు, స్వయం సేవకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

సూర్య గంగాధర



గంగాధర మండలం మధురానగర్, పత్తికుంట పల్లి గ్రామంలో శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి భక్తులు మొక్కులు చెల్లించికున్నారు.ప్రతి సంవత్సరం మాదిరి భక్తులు కళ్యాణ అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.అన్నదానం కార్యక్రమం చేసారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

సూర్య, వీణవంక



స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినో త్సవ ఉత్సవాలను పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, ముత్యాల రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఉడుత కుమార్, వరుకోల్ రాజు, రాజు, బూత్ అధ్యక్షులు దాసారపు అశోక్, కంకల సంతోష్, నాగరాజు, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

సూర్య, హుజురాబాద్




రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. కాగా పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బిఆర్ఎస్ నాయకులు మొలుగురి పూర్ణచందర్, ఎండి. అంజాద్దుల్లా ఖాన్, హర్షద్, తాటిపాముల రాంకుమార్ తదితరులు ఉన్నారు. సొంత పూచికత్తుపై తరువాత వారిని పోలీసులు విడుదల చేశారు.

## ఉచిత వైద్య శిబిరం

సూర్య, వీణవంక



వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారుగా 200 మంది గ్రామస్తులకు బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు శ్రీకాంత్, నవీన్, అరుణ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన టిఎన్జీవోల సంఘం నాయకులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లాకు విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి హాస్టల్ వెల్ఫేర్ సంక్షేమ అధికారుల యొక్క సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఉన్న తిమ్మాపూర్ హాస్టల్లో జరిగిన సంఘటనలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రేవా, ఏఎస్వ్యు విజయ్ పాల్ రెడ్డిని సస్పెండ్ చేయడంపై వారు మంత్రి వద్ద తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం నాయకులు సబితా, రమేష్ గౌడ్, మల్క రాజేశ్వరరావు, బోనాల రవి, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, రేవా, శైలజ, బైరి శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బండారి గాయత్రీ దేవి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలుగా బండారి గాయత్రీ దేవిని నియమిస్తూ కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వరరావు నియామకపు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ నా పై నమ్మకంతో కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బాధ్యత అప్పగించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డికి, త్రిసభ్య కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు బాస సత్యనారాయణకి, కోమల ఆంజనేయులుకి, ఓదెలుకి, నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా బాద్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పట్టణ సౌత్ జోన్‌లో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని గాయత్రి దేవి ఈ సందర్భంగా తెలిపారు.

## కంటి ఆపరేషన్ జరిగిన వారిని పరిశీలించిన వైద్యులు

సూర్య, హుజురాబాద్ రూరల్



ఇటీవల జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజురా బాద్ డివిజన్ లోని పలు గ్రామాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న వ్యక్తులను ఆదివారం శంకర కంటి ఆసుపత్రి వైద్యులు గ్రామాలు తిరిగి ఆపరేషన్ చేయించుకున్న వారిని పరిశీలించారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్, కాట్రపల్లి, పెద్ద పాపయ్యపల్లి, కందుగుల, రంగాపూర్ గ్రామాలతో పాటు మెట్ పల్లి, ఎరుకల గూడెం గ్రామాలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 400 మంది ఇండ్లకు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత వారి పరిస్థితుల గురించి పరీక్షించారు. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత చూపు ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వైద్యులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత, ఇమ్మడి దయాకర్ ఉన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్ టౌన్



కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కృషి యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని యువత మంచి కార్యక్రమాలు చేయాలని సామాజిక సేవ చేయాలని అలాగే యువత క్రమశిక్షణతో ఉండాలన్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు లింగమూర్తి, శ్రీనివాస్, శేఖర్, చంద్రయ్య, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

**- 26 నుంచి పథకాలపై అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం - పక్కాగా క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభలు నిర్వహించాలి**

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో సదరు పథకాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పక్కాగా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ.. నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించారు.రైతు భరోసా పథకం కింద సాగు భూములకే ఎకరాకు ఏటా రూ.12 వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగుకు యోగ్యం కాని భూములు, రాళ్లు రప్పలు ఉన్న వాటిని, లేఅవుట్లు, వెంచర్లను మినహాయించాలని సూచించారు. గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే చేయాలని సూచించారు. పట్టాదారు ఉన్నారా.. లేదా అర్హులను ఎంపిక చేసేందుకు క్లస్టర్ కు ఏఈఓతో పాటు రెవెన్యూ సిబ్బంది ఒకరు ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయమై..




ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలించే సర్వే పూర్తి చేసినందుకు అధికారులు అభినందించారు. 2.10 లక్షల ఇళ్ల సర్వే చేసి 66,271 దరఖాస్తులను ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా రూ.12000 అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులు భూమి లేకుండా ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పని చేసి ఉండాలన్నారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. 100 దరఖాస్తులకు ఒక అధికారిని నియమించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు.. మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈనెల 15లోగా మండలాల్లో అవగాహన సదస్సులు, శిక్షణ నిర్వహించి.. బృందంలోని సిబ్బందిని ఎంపిక చేసి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. 21,22,23 తేదీల్లో రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు. 24 , 25 తేదీల్లో గ్రామ సభల్లో ఎంపిక చేసిన వివరాలను జిల్లా అధికారులు పరిశీలిస్తారని పేర్కొన్నారు.ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు .సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఇన్చార్జి డీఆర్వో పవన్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పార్టీ సొత్తుగా కాజేశారు

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు చీకటి సామ్రాజ్యంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రె స్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కెసిఆర్ ఆయన కుటుంబంతో పాటు అనుచర వర్గం చీకటి సామ్రాజ్యాన్ని నడిపి ంచి వేలకోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. దొంగతనంగా ప్రభుత్వాన్ని




బదనం చేసే ఉద్దేశం తో బిఆర్ఎస్ నాయకులు కుట్ర పన్నుతు న్నారని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట దగా చేశారని,అనర్హులకు వాటిని అమ్ముకున్నారన్నారని విమర్శించారు. సిరిసిల్లలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని, ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో పార్టీ కార్యాలయ భవనాన్ని నిర్మించారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని బదనాం చేస్తూ విమర్శలు చేస్తున్నారన్నారని,కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పులు చేస్తే బయటపెట్టాలని,ప్రజలకు నష్టం కలగకుండా ప్రభుత్వ ఆస్తులు కాపాడడానికి తాను కృషి చేస్తానని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,సీనియర్ నాయకులు యెల్లె లక్ష్మీనారాయణ,గోనె ఎల్లప్ప, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన,నాయకులు ఆడెపు చంద్రకళ, గొప్ప దేవయ్య, కత్తెర దేవదాస్,కోడం అమర్,రహీమ్ ఖాన్,నీలి రవీందర్,వెంగళ లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చిచ్చు రేపిన" ఫ్లెక్సీ " వివాదం

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణ నడిబొడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకుడు, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కాంగ్రెస్ లో చిచ్చు రేపింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి హుజురాబాద్ ప్రజలకు, మీడియా మిత్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు అంటూ భారీ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి. శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క తో పాటు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ల ఫోటోలు ఉన్నాయి. కాగా ఇందులో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు ఫోటో లేదు. దీంతో ఈ ఫ్లెక్సీ ఏర్పాటు పెద్ద చర్చనీయాంశమైంది.



శనివారం ఈ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయగా ఆదివారం తెల్లవారుజామున కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ ని తీసివేశారు. దీంతో ఆగ్రహం చెందిన జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాడి జైపాల్ రెడ్డి పోలీసులను ఆశ్రయించారు. తను సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ప్రైవేటు ఫ్లెక్సీ ని ఎవరు తొలగించారో...? గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. కాగా ఫోటో పెట్టని కారణంగా ప్రణవ్ బాబు వర్గానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులే తొలగించి ఉంటారని, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ కు చెందిన పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. కేవలం ఇది ప్రైవేటు ఫ్లెక్సీ అని, దీనికి పార్టీతో సంబంధం లేదని, వారికి ఇష్టమైన వ్యక్తుల ఫోటోలు పెట్టుకునే స్వేచ్ఛ లేదని అంటున్నారు. ఏది ఏమైనా ఫ్లెక్సీ తొలగింపుతో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టింది.




# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుండే భక్తులుఆలయానికి చేరుకొని స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కులు, తమ మొక్కుబడి కింద తల నీలాలుసమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. సుమారు 32,251 మంది భక్తులు దర్శించుకున్నట్లు అదికారులు తెలిపారు.





# ఎడ్ల పండగ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని లక్ష్మీపురంలో శ్రీ రాజరాజేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు. వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు.

# ఫర్టిలైజర్ షాప్ లో చోరీ

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధుర నగర్ లో కరీంనగర్ టు జగిత్యాల రోడ్డులో గల వెంకటేశ్వర రైతు డిపో అనే ఫర్టిలైజర్ షాప్ లో చోరీ జరిగినట్లు సమాచారం. వివరాల ప్రకారంగా శనివారం రాత్రి ఎప్పటిలాగే షాప్ కట్టేసి వెళ్లిన షాపు యజమాని శ్రీనివాస్ ఆదివారం ఉదయం ఏదో పని నిమిత్తం బయటకు వెళ్లి చూసేసరికి షాప్ స్వెటర్ సగం వరకు తెలిసి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించిన్నట్లు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు షట్టర్ పూర్తిగా ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూసేసరికి సామాగ్రి పూర్తిగా చిందర వందరగా పడేసి టేబుల్ డ్రా లో ఉన్న లక్ష రూపాయలు దొంగలు ఎత్తుకెళ్లి నట్లు ప్రాథమికంగా గుర్తించిన్నట్లు తెలిపారు.షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# పిచ్చికుక్క స్వైర విహారం

**సూర్య, వీణవంక**





వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన యాసర్ల ఓదెలు (57) అనే వ్యక్తిపై పిచ్చికుక్క ఆదివారం దాడి చేసింది. దీంతో ఓదెలుకి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 ద్వారా సమాచారం అందుకున్న ఈఎంటి ఐలవేని కుమార స్వామి, పైలట్ ప్రశాంత్ ప్రథమ చికిత్స అందించి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిచ్చి కుక్కల స్వైర విహారంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే కుక్కలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# మనిషి యొక్క జీవన ప్రమాణికతకు మానవాళి మనుగడకు మస్జిదులు ఆధ్యాత్మిక కేంద్రాలు

## - మౌలానా అబ్దుల్ ఖవి ఉమ్రీ

**సూర్య తంగళ్ళపల్లి**




తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో మస్జిదే అఖ్సా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మజ్లిస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ రీజియన్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ కమిటీ సభ్యులు మౌలానా ఇంజనీర్ సయ్యద్ సలీముద్దీన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం నిష్కల్మషమైన మనసుతో సమాజ్ ఆచరించినప్పుడే దైవ ప్రసన్నత పొందగలుగుతాడని చెప్పారు. ఏకేశ్వరుడైనటువంటి అల్లాహ్ కు అత్యంత ప్రీతిపాత్రమైన స్థలంలోనే,మస్జిదులు నిర్మాణమవుతాయన్నారు. ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ మస్జిద్ మదర్సా, ఖాన్ ఖాల యొక్క పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం పై ఉందన్నారు. నూతనంగా నిర్మించిన మస్జిదే అఖ్సాను ఆబాద్ చేయుటకు, మస్జిద్ చుట్టుపక్కల స్థానికులు నమాజుకు రావాలని, నమాజ్ కు దూరంగా ఉన్నవారిని మస్జీద్ కు చేరువ చేయడానికి ప్రతి ఒక్కరూ స్థానికులు కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ ఇస్లామీయ ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముక్తి అబ్దుల్ ఖవి ఉమ్రి తన ప్రవచనాలను వినిపిస్తూ మనిషి యొక్క జీవన ప్రమాణికతకు,మానవాళి మనుగడకు మసీదులుఆధ్యాత్మిక కేంద్రాలని,అతి సుందరమైన మసీదులు నిర్మించడం సులభమైన పని,కానీ నిర్మించినటువంటి మసీదులలో నమాజ్ ఆచరించే వాళ్ళు ఎక్కువగా ఉండేటట్లు ప్రతి ముస్లిం చొరవ చూపించినప్పుడే అందమైన జీవితానికి ప్రాముఖ్యత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలాన ఖారీ అబ్దుల్ బారీ,హాఫీజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్,తౌహీద్,రాఫె, పలువురు ఇస్లామియా ధార్మిక పండితులు, ఉలేమాలు,పలు మస్జిదుల ముతవల్లిలు,మస్జిద్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

### - బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సంక్రాంతి పండుగ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని 32 వ వార్డ్ లో వార్డ్ కౌన్సిలర్ సీమ బేగం-అక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో వార్డు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు ముఖ్యఅతిథిగా హాజరైన చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి తోపాటు డాక్టర్ శోభారాణి ,సింగర్ శిరీష హాజరై విజేతలకు బహుమతులు అందించారు. పోటీలలో మొదటి బహుమతి పయ్యావుల సింధూ, రెండవ బహుమతి ఏనుగుల పావని మూడవ బహుమతి చేరాల లావణ్యలు గెలుచుకోగా 10 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ప్రకటించిన గ్రూప్4 ఫలితాలలో ఉద్యోగం సాధించిన సింధు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సన్మానించి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సయ్యద్ తస్లిమ్, కౌన్సిలర్లు గడ్డం లత,దార్ణం అరుణ, కొండ అనూష, చేరాల స్వాతి, గోసికే అనిల్, బేతి కరుణాకర్, సికిందర్, అఫ్రోజ్,అంజాద్, గణేష్, మసూద్, పవన్, కమల్, మదు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షునిగా వెన్నమనేని శ్రీధర్ రావు రెండవసారి నియామకం

**సూర్య తంగళ్ళపల్లి**




తంగళ్ళపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా దేశాయి పల్లె గ్రామానికి చెందిన వెన్నమనేని శ్రీధర్ రావును రెండవసారి నియమించన అధిష్టానం. ఈ సందర్భంగా అధ్యక్షునిగా నియమింపబడిన వెన్నమనేని శ్రీధర్ రావును నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం చేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థాయి సర్పంచులు,ఎంపీటీసీలు, జెడ్పిటిసి గెలుపు కోసం కృషి చేస్తానని,ఈ అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, కరీంనగర్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రేగులపాటి సుభాష్ రావు, తంగళ్ళపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిరిసిల్ల కౌన్సిలర్ గూడూరు భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇటుకల రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిలివెరి ప్రశాంత్,మండల మహిళ అధ్యక్షురాలు కోడం భవిత,సోషల్ మీడియా ఇన్చార్జ్ కన్నే అరుణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున జయంతి వేడుకలు, జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడప రఘుపతిరావు ఈర్ల పెల్లి రాజు పాల్గొని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి, వివిధ రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్న వారికి సేవా సమితి తరపున సన్మానం చేశారు. గ్రామంలోని యూత్ సభ్యులకు క్రికెట్ బ్యాట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు సేవాసమితి సభ్యులు సతీష్ సుధాకర్,శ్రీనివాస్, దివ్యసాగర్, రాజు,గంగాధర్, మధుసూదన్, మధు,గంగాధర్,శ్రీనివాస్,రాజు శంకర్, సాయి కృష్ణ,ముకేష్ ,వెంకటేష్, సేవాసమితి సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### - ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానందుని స్మరించుకుంటూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవాప వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్, గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్,కార్యదర్శి అమేటి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ, జిల్లా వైశ్య సంఘం అధ్యక్షులు బుస్సా దశరథం,పట్టణ అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్,సేవాదళ్ కమిటీ గౌరవ అధ్యక్షులు మాడిశెట్టి కృపాల్, గజవాడ శ్రీనివాస్,గంప నరేష్ ,పుల్లూరి ప్రశాంత్, ఆర్యవైశ్య సభ్యులు రేనికింది అశోక్, ఉప్పలంచ సత్యనారాయణ, నరాల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కట్కం శ్రీనివాస్, ఎరవల్లి శేఖర్, కట్కూరి సంతోష్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకు ఘన నివాళులు

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలో వివేకనంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని,స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవ సేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మహేష్, గుడి పాటి సంతోష్ రెడ్డి,భూసారపు రవీందర్, కంకణాల జ్యోతి బస్, కొమ్మ ఐలయ్య,మేరుగు రమేష్, కోడూరి రాజేశ్వర్, ఆవుల రాజు,నల్ల గంగారెడ్డి, గుంటి అశోక్, సంతోష్, అజయ్,ఓడ్నాల శేఖర్,సీపెల్లి అంజయ్య, సంకెల్ల నర్సయ్య,శివ, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి

**సూర్య వైటింక్లైన్ కాలనీ**



స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తపసి తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేసిన ఋషి అనుమానవునా దేశశక్తిని ధర్మక శక్తిని చాటిన యువతకు మార్గదర్శి శ్రీ వివేకానంద అంటూ మాజీ ఏబీవీపీ కార్యకర్త ఐలవేణి అనిల్ వివేకానందానికి పూలమాల వేయడం జరిగింది శివాజీ యూత్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు రామంచ శ్రావణ్ కుమార్, విక్కీ, శివ నవీన్, ఈశ్వర్ నాయక్, అనిల్ కుమార్, అరుణ్ ప్రసాద్, కిరణ్, సాయికుమార్, మహేష్, శివకుమార్, సిద్దు, క్రాంతి, లక్ష్మణ్, జస్వంత్, రోషన్ వినయ్, చిరంజీవి రవికుమార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని వివేకానంద కాలనీలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేనీ శ్రీధర్ రావు ఆద్వ ర్యంలో శ్రీ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ భారతదేశ చరిత్ర,ఔన్నత్యాన్ని ప్రపంచ వేదికలపై స్వామి వివేకానందుడు చాటి చెప్పాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షులు ఇటుకల రాజు,ఎస్సీ మోర్చా అధ్యక్షులు సిలివేరి ప్రశాంత్,మహిళా అధ్యక్షురాలు కోడం భవిత,సోషల్ మీడియా ఇంచార్జ్ కన్నె అరుణ్ కుమార్,బలగం భాస్కర్ గౌడ్,పోకల శ్రీను పాల్గొన్నారు.

## 2001-2002 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2001 - 2002 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం వైశ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను తలుచుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. దాదాపు 23 ఏళ్ల తరవాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో నాటి ఉపాధ్యాయులు చిట్టీ ఆనంద రెడ్డి, మాజీద్, మంజుల, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రావు, రామయ్య, ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సామల గణేష్,ముక్క వాసు,రంగు అంజయ్య, ఎరా శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వైద్య శివప్రసాద్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,క్లబ్ సభ్యులు,గ్రామ మాజీ సర్పంచ్ అసాని సత్యనారాయణ రెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య. ఇల్లంతకుంట**



స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి బీజేవైఎం మండల అధ్యక్షులు వజ్జపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతతోనే సాధ్యమని ఏ దేశంలో అయినా యువతే ఆ దేశానికి ప్రతిభ అని ప్రపంచ దేశాలకు సాటి చెప్పినా గొప్ప మహనీయుడు స్వామి వివేకా నంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ కో కన్వీ నర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారాపు శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు చిమ్మనిగొట్టు శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు అంబటి ప్రసాద్, కాసారపు హరీష్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానందుడి జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్, రామగిరి మండలాల్లో ఘనంగా స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను పలువురు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో దాదాపు 80 మంది పాల్గొనడం జరిగిందని, అందులో వివిధ కేటగిరీ లో 15 మందిని ఎంపిక చేసి త్వరలోనే క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు, క్లబ్ డైరెక్టర్స్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట్ రమణ



రెడ్డి, డాక్టర్ శరణ్య యాదవ్, క్లబ్ సభ్యులు అసం తిరుపతి, శ్రీపాద రావు, సురేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు. కమాన్పూర్ మండల కేంద్రం లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఎంతో ఆదర్శనీయులని వారి స్ఫూర్తి ని తీసుకొని ముందుకు సాగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, జేబా ఫౌజియా, చామంతి, రజిత, తదితరులు పాల్గొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వివేకానందుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని సెంటనరీ కాలనీ లోని స్వామి వివేకానంద విగ్రహానికి వివేకానంద సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల మాలతో ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారుపాకల సుధాకర్, పులిపాక రాజన్న, పొన్నం సదయ్య, మోరే.శ్రీనివాస్,కొమురన్న, శ్రీకాంత్, రామన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ గోధ రంగనాథుల తిరుకళ్యాణ మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయం మహాత్మా నగర్ లో గత నెల 16 వ తేది నుండి ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహోత్స వాలలో భాగంగా ఆదివారం 28 వ రోజున ప్రభాత సమయ%శీ% లో తిరుప్పావై పాశురాల ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 11:30 నుండి మంచి ముత్యాల తలంబ్రాలతో శ్రీ గోధారంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో అర్చకులు వెంకట రమణ, హర్ష వర్ధన్, సాయి అభిలాష్ లచె నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మొదట విష్వక్సేన ఆరాధన,స్వస్తి పుణ్యహావాచనం,



రక్షాబంధనం, ఋత్విగ్వరణం, కన్యాదానం, మాంగల్య ధారణ మంచి ముత్యాల తలంబ్రాల కార్యక్రమం నిత్య సుదర్శన నరసింహ మూల మంత్ర హోమము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి తదనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కళ్యాణ మహోత్సవం లో 48 జంటలు కన్యాదాత లుగా పాల్గొన్నారు, ఈ సందర్భముగా దేవాలయ కమిటీ వారు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు,దేవాలయ అధ్యక్షులు ఇనుకొండ్ నాగేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కోశాది కారి పెంద్యాల కొండలరెడ్డి, మాజి సర్పంచ్ శ్రీమతి జక్కని స్వరూప రవీందర్,మాజి జడ్పీటీసీ ఉల్లెంగల పద్మ ఏకానందం మాజి వైస్ ఎం పిపి పొన్నాల భూలక్ష్మీ సంపత్, మాజి ఉపసర్పచ్ మదుపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మదుపు అనంతరెడ్డి గుంటుకు కనకయ్య,,సింగిరెడ్డి ఎల్లారెడ్డి,గూడ కమలాకర్,ఎర్రం సాగర్,తక్కిటి లింగారెడ్డి, పెంద్యాల సదాశివ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, ఎంద్ర బాలరాజు, నూనె మధు,పాశం మురళీ కనకరాజు,మయూరి శ్రీనివాస్ కరీంనగర్ తిమ్మాపూర్,మండలములకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

## - వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని పట్టణ సిఐ వీర ప్రసాద్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ నేపథ్యంలో విద్యాసంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులపై, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, చెరువులు, బావులు, ఇతరత్రా జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్న తరుణంలో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అట్లాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని, ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పండగ పూట వేరే గ్రామాలకు, పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా




ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని, వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణం లో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రియుని ఇంటి ముందు యువతి బైఠాయింపు

**సూర్య తంగళ్లపల్లి**

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ప్రియుని ఇంటి ముందు బైఠాయి ంచింది.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలానికి చెందిన యువతి తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామానికి చెందిన కంకణాల సాగర్ ఇంస్టాగ్రామ్లో ఏర్పడిన పరిచయం తోటి నాలుగు సంవత్సరాలుగా ప్రేమిం చుకుంటున్నామని తెలిపింది. అమ్మాయికి పెద్దలు వివాహ సంబంధాలు చూస్తుండగా సాగర్తో ఆ విషయం చెప్పి,పెళ్లి చేసుకుందామని ఇంట్లో వాళ్లకు చెప్పాలని అడగగా ముఖం చాటేశాడని పేర్కొంది.ఫోన్ చేస్తే ఫోన్ బ్లాక్లో పెట్టాడని అందుకే ఇంటి ముందు వచ్చి బైఠాయించానాని వెల్లడించింది.


# బస్టాండ్‌లో మహిళకు తీవ్ర అస్వస్థత

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఆర్టీసి బస్ స్టాండ్లో శని వారం రాత్రి ఓ మహిళ తీవ్ర అస్వస్థతకు గురికాగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మల్లాపూర్ మండలం సిర్పూర్కు చెందిన మమత అనే మహిళ సంక్రాంతి పండగ సెలవులకి తన కూతురు ను గోదావరిఖనిలో హాస్టల్ నుండి తన స్వగ్రామంకు వస్తుండగా బస్‌లలో కిక్కిరిసిన ప్రయాణికుల మధ్య ప్రయాణం చేసి ఊపిరాడక జగిత్యాల కొత్త బస్టాండ్లో తీవ్ర అస్వస్థతకు గురయ్యింది.స్థానికులు 108కు సమాచా రం అందించగా వారు మహిళకు సిపిఆర్ చేసి ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు.

# స్వామి వివేకానంద 162వ జయంతి

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్వామి వివేకానంద జయంతిని సిరిసిల్ల బీజేవైఎం పట్టణ అధ్యక్షులు వంగ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వంగ అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు స్వామి వివేకానంద అని వారి స్ఫూర్తితో సమాజ సేవలో ముందు ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గూడూరి భాస్కర్,శీలం రాజు,దాసరి శ్రీనివాస్,అంకరపు రాజు,ఉర్గొండ రాజు,గుండెల్లి వేణు గోపాల్,గాజుల వేణు,సుంకోజి రమేష్ చారి,గుడ్ల విష్ణు,దైవనపల్లి భాస్కర్ చిలుక శ్రీకాంత్, తడుక, విజయ్,చుంచు ప్రకాష్,పోతూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని) పురస్కరించుకొని జ్యోతి నగర్ లోని శివ థియేటర్ ముందు గల వివేకనంద కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై. సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా చైర్మన్ బి.ఆర్.ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్న, జిల్లా అధ్యక్షులు సత్తినేని శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు పాల్గొన్నారు. అనంతరం స్వామి వివేకానంద ఉపన్యాస పోటీలలో కరీంనగర్ జిల్లా మొదటి బహుమతి న్యాత శ్రీకరిణి గెలుపొందడం జరిగింది. వారిని యువ సేవ పురస్కార్-2025 కరీంనగర్ జిల్లా అవార్డుతో విశిష్ట అతిథులచే శాలువాతో ఘనంగా సత్కరించి,మెమొంటో, సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాథుల స్వామి కళ్యాణం కన్నుల పండువగా, వైభవంగా జరిగింది, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం శ్రీ గోదా రంగనాథుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఉదయం 1135కు ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఉదయం ఆలయంలో కుంకుమ పూజలు, స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి నాయకులు డాక్టర్ సత్తన్న,గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మన్నెంపల్లి సంస్థకు ద్వితీయ బహుమతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ డైరీ సంక్రాంతి ఉత్సవంలో భాగంగా అత్యధిక పాలు సరాఫర చేసిన విభాగంలో తిమ్మాపూర్ మండలంలోని నుస్తులపూర్ బల్క్ కూలింగ్ యూనిట్ పరిధిలో ఒక సంవత్సర కాలంలో 1,80,000 పై చిలుకు లీటర్లు సరఫరా చేసిన మన్నెంపల్లి సంస్థకు ద్వితీయ బహుమతిని డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు చేతుల మీదుగా సంస్థ అధ్యక్షులు పోతుగంటి సంపత్ కార్యదర్శి గుంటి మధుకర్ లకు అందజేశారు. సంస్థ అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ డైరీ చైర్మన్‌కి, సిబ్బందికి సంస్థ పాలకవర్గ సభ్యులకు ఉత్పత్తిదారులకు వినియోగదారులకు సంస్థ సిబ్బందికి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# వివేకానందుని అడుగుజాడల్లో నేటి యువత నడవాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివేకానందుడు తన బోధనలతో ప్రపంచ ప్రఖ్యాతి చెందాడని అన్నారు. ప్రపంచానికి ఆయన ఆదర్శమని, అలాంటి గొప్ప నాయకుడే అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి



నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కౌన్సిలర్ పైళ్ళ వెంకటరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, అంకటి వాసు, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవ రెడ్డి, సబ్బని రమేష్, యంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, నరేడ్ల ప్రవీణ్ రెడ్డి, నాంపల్లి సుమన్, కొలిపాక వెంకటేష్, బోరగాల సారయ్య, మొలుగూరి నగేష్, నాసాని కేశవ్, నరేష్, రామకృష్ణ, ప్రణీత్, మధు పటేల్, శ్రావణ్, తరుణ్ తేజ, ప్రదీప్, అజయ్, కొండాల్ రెడ్డి, చిరంజీవి, శివ, యాట రాజేష్, కన్నా, బెజ్జంకి రవీందర్, సొల్లు సాల్మన్, గుండేటి భార్గవ్, క్యాష వెంకటేష్, వెంకటేష్, సమ్మయ్య, మాటూరి వెంకట్, గూళ్ళ అనిల్, తాళ్లపెల్లి హరీష్, రాపాక రాజు, గంధం అనిల్, తూర్పాటి రాజ్ కుమార్, సాంబశివ, విజయ్, రాము, మోతే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి, యువ రచయిత ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ సర్వమత సమ్మేళనంలో పాల్గొన్నప్పుడు తనను చులకనగా చూశారని, తను ప్రసంగాన్ని మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ అని ప్రారంభించగానే అందరూ మంత్రముగ్ధులై తన ప్రసంగం అయిపోయేంత వరకు ఎవరు కూడా వెళ్లలేదని, తను సమస్త సకల జనులకు ఎన్నో బోధనలు చేశారని, యువతకు మార్గదర్శకులయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు గంధం సుమన్, కళాకారుడు వేణు, సంధి చంద్రారెడ్డి, సంధి తిరుపతి రెడ్డి, కాంతాల సంపత్ రెడ్డి, పర్తం సమ్మయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీక దారుఢ్యం, పోటీతత?్వం, స్నేహభావం పెంపొందుతాయి

**- తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేశ్ రాజేశ్**

**సూర్య తిమ్మాపూర్**



క్రీడలతో శారీక దారుఢ్యం, పోటీతత?్వం, స్నేహభావం పెంపొందుతాయని తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు తాండ్ర వివేక్, నరేశ్, రాజేశ్ లు అన్నారు. మహాత్మా నగర్ పంచాయతీ పరిధిలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పోలీస్ అండ్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. శ్రీ చైతన్యకళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి ప్రెస్ టీం కెప్టెన్ బత్తుల రాకేష్, పోలీసు టీం కెప్టెన్ నరేశ్‌ను ఆహ్వానించి టాస్ వేశారు.. రెండు మ్యాచ్‌లలో టాస్ గెలిచిన ప్రెస్ టీం మొదటగా బ్యాటింగ్ చేసి రెండు మ్యాచ్ ల్లో పోలీసు టీంపై విజయం సాధించింది. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేష్,రాజేష్ మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి దోహదపడతాయని, క్రీడా నైపుణ్యంపై అవగాహన కల్పించడం కోసమే పోలీస్ టీం, ప్రెస్ టీంలు క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించామని తెలిపారు. ఇరుజట్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయని తెలిపారు. గెలిచిన ప్రెస్ టీంను అభినందించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, గాలిపటాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో ఆదివారం వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గాలిపటాల పంపిణీని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే వాసవి వనిత క్వీన్స్ క్లబ్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కార్యవర్గం పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య - మానకొండూరు:**



స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పల్లె మీద బస్టాండ్ వద్ద బిజెపి పార్టీ నాయకులతో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. ఈ వేడుకల్లో జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజ్, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, నందగిరి బలరాం,మాచర్ల కోటేశ్వర్, మీసా రమణయ్య, ఆరెపల్లి సునంద్, సాయి, నితీష్ పటేల్,రఘు,తదితరులు పాల్గొన్నారు..

## చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులుగా మొగిలి మహేష్

**సూర్య, చొప్పదండి**



భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల శాఖ అధ్యక్షునిగా ఆర్నకొండ కు చెందిన మొగిలి మహేష్ నియామకం అయ్యారు. మహేష్ ను నియమిస్తూ అధిష్టానం ప్రకటించగా ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ కాసంనేని వెంకటేశ్వరరావు, జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి,త్రీ మెన్ కమిటీ మెంబర్స్ కు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు లక్ష్మీనారాయణ,మాడ వెంకట్ రెడ్డి,గుర్రాల వెంకటరెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్, పేరుక శ్రావణ్,జిల్లా నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన కంచర్ల రవి గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



వందేళ్ల చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ విద్యార్థి విభాగం చేయాల్సిన పనేనా ప్రతిపక్ష పార్టీల ఆఫీసులపై,కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడమే కాంగ్రెస్ విధానమా, కాంగ్రెస్ పార్టీ నేర్పుతున్నది ఇదేనా అని బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు.యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంపై కొంతమంది కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా జాతీయ పార్టీగా చేతకాని ముఖ్యమంత్రి ఆదేశాలతోనే కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు దిగబడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతాలు పూర్తిగా అదుపుతప్పయని,ఇచ్చిన హామీలపైన ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి నాయకులు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని,రాజకీయంగా ఎదుర్కోలేకనే హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,ముగ్దాం అనిల్ గౌడ్, కొడం వెంకటేష్,సామల శ్రీకాంత్,అరవింద్,అజయ్ గౌడ్,చంద్రం యాదవ్, కమలాకర్,నవీన్,సాయి, రోహిత్,సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా పార్లమెంట్ వేదికగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నటువంటి అంశాలపై గొంతెత్తిన వీర వనిత ప్రియాంక గాంధీ అని కొరియాడారు. నెహ్రూ రాజకీయ వారసురాలైన ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆమె నడిచిన బాటలో నడవాలని, పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా, ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు చూరగొన్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆమెకు ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,దన్నసింగ్,పెద్దిగారి తిరుపతి, జీడిరమేష్,ఇమ్రాన్,కుర్ర పోచయ, శ్రీనివాస్,ఖలీల్,బషీర్,జ్యోతిరెడ్డి,కవిత,షబానా,మంజులా,మహాలక్ష్మి,ఉరడి లత,హసీనా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఉషోదయ స్కూల్ 2004 - 2005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం బాల్య స్నేహితులతో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తాము చదువుకునే సమయంలో జరిగిన సంఘటనలను, పాత జ్ఞాపకాలను వారు నెమరుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ మండల వీరస్వామి, ఉపాధ్యాయులు షేక్ మీరా, గునిగంటి శ్రీనివాస్, చిలుకమారి సత్యరాజ్, తౌటం గోపాల్, మాసాడి వెంగల్ రావు, గునిగంటి మహేందర్, లలిత్, రవీందర్, తిరుపతి, వెంకటేశ్వర్లు, రేణుక, శ్రీనివాసాచారి, విద్యార్థులు సంజీవ్, జ్యోతి, దేవిక, ప్రదీప్, రమేష్, బిక్షపతి, నాగరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్వామి వివేకానంద 162 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామి వివేకనంద విద్యా పరిషత్ ట్రస్ట్, ఐఎంఏ కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల అవసరార్థం స్థానిక ఐఎంఏ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ పొలసా రామ్ కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ కు చెందిన 25 మంది యువకులతో పాటు డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ శ్రీకాంత్ యూరాలజిస్టులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షులు డాక్టర్ నరేష్, సెక్రటరీ డాక్టర్ నవీన్, ట్రెజరర్ డాక్టర్ విజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తూడి కళ్యాణ్, ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్ ఎల్లంకి అనిల్ కుమార్, రామోజీ సంగీత, హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డీస్ యూత్ అసోసియేషన్ కార్యవర్గం

**సూర్య కోనరావుపే**



కోనరావుపేట మండలం మామిడిపల్లి లో రెడ్డీస్ యూత్ అసోసియేషన్ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు.అధ్యక్షులుగా తీపిరెడ్డి మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు గా తీపిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,కోశాధికారి గా తిపిరెడ్డి వేణురెడ్డి( పెద్ద), కార్యదర్శిగా తీపిరెడ్డి సుకుమార్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులుగా తీపిరెడ్డి అనిల్ రెడ్డి,ఎల్లాల సంతోష్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిదీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి అన్నారు. యువత మత్తు కి బానిస కావద్దు- విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రాజెక్ట్ లో భాగంగా మత్తు కి బానిస కావద్దని కరపత్రాలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, మచ్చగిరి రాము కలిసి ఆవిష్కరించారు. నేటి సమాజంలో యువత పెడ ద్రోవ పడుతూ యువత భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రోగ్రాం లో భాగంగా 1000 గ్రామాలు, ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ తెలియజేశారు.



నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, చిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతూ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ తాగడం వలన పిల్లల్లో కలిగే మార్పులు పట్ల వారిని గుర్తించి వారిని చిన్న పిల్లలుగా ఉన్నపుడే కౌన్సిలింగ్ ద్వారా మాన్పించే ప్రయత్నం చేయవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతుందని, దాని వలన పిల్లల్లో చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చిన్న విషయాలకి ఇతరుల మీద ఆధారపడటం, ప్రతి దానికీ డల్ గా అవడం, నిద్రలేమి, ఆందోళన, ఒక్క దగ్గర సరిగా ఉండకపోవడం, వీటిని భరించలేక మత్తుకు బానిస అవడం లాంటివి జరుగుతుం టాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే మత్తు పదార్థాల వంటి వాటికి అలవాటు కాకుండా చూడవచ్చు అంటూ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి శంకర్, మట్ట శంకర్, రంగు సత్యనారాయణ, జంగపల్లి అజయ్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కొయ్యడ సతీష్, జంగపల్లి రాజేష్, చిప్పకుర్తి సత్యనారాయణ , భూంపల్లి మొండయ్య, బర్ల సదానందం, రణవేని లక్ష్మీనారాయణ, వడ్లకొండ తిరుపతి, జంగపల్లి సారయ్య, కుక్క సతీష్, జంగపల్లి శ్రీనివాస్, తణుకు సుధాకర్, గుర్రాల చంద్రమౌళి, మహమ్మద్ ఇక్బాల్, ఇంతియాజ్, యూసఫ్ లల్లు, మనోహర్, కాంపల్లి స్వరాజ్, జంగపల్లి శేఖర్, సాన సురేష్, మల్యాల తిరుపతి, మోర ప్రశాంత్, ఆరెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డిలు సత్తా చాటాలి.

**- పూల లచ్చిరెడ్డిని ఘనంగా సన్మానించిన రెడ్డి ఐక్యవేదిక సంఘం నాయకులు.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో చిగురు మామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూల లచ్చిరెడ్డి సుందరగిరి గ్రామంలో నెలకొన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవెంకటేశ్వర స్వామి ఉత్సవ కమిటీ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైనందున చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాటం సంపత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డిలు అత్యధిక స్థానాలు పోటీ చేసి సత్తా చాటాలని రెడ్డి ఐక్యవేదిక సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. పూల లచ్చిరెడ్డికి స్వామివారి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు రెడ్డి ఐక్యవేదిక సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రానున్న కాలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాలలో రెడ్లకు అన్ని పార్టీల నాయకులు ప్రాధాన్యతను ఇచ్చి సీట్లు కేటాయించాలని సంపత్ రెడ్డి కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, చిగురుమామిడి మండలం రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు సంధి రాజిరెడ్డి రెడ్డి,ఐక్యవేదిక సీనియర్ నాయకులు కాటం సంజీవరెడ్డి,కాటం రవీందర్ రెడ్డి, లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడు నల్లాల మధుసూదన్ రెడ్డి, పన్యా ల జగన్ రెడ్డి,పన్యాల దశమత రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో ఘనంగా వివేకానంద జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల లో ఈ రోజు స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం అని,అతని వందల సూక్తుల నుండి ఏదో ఒక సూక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగినటువంటి వ్యాసరచన, ఉపన్యాస, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, ఏ సి ఓ బి. సంపత్ కుమార్, ఏ ఓ బి. శ్రావణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, బి. మహేష్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గద్దర్ విగ్రహ ఏర్పాటు సన్నాహక సభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో గద్దర్ గలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం సమీక్ష సమావేశం జరిగింది. కార్యక్రమంలో గద్దర్ గలం ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జెల స్వామి మాట్లాడుతూ గద్దర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ వేలాది సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రజల్లో గద్దర్ అన్న మాట పాట బాట మరువలేనిది చిరస్థాయిలో ఎంతోమందికి ఆదర్శవంతమైనది అని కొనియాడుతూ ఉమ్మడి జిల్లా విగ్రహ ఏర్పాటు తర్వాత జగిత్యాల జిల్లాలో కూడా ఏర్పాటు చేసే దిశగా దిశ నిర్దేశం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దర్ గళం ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా ఈదుల లక్ష్మణ్ కుమార్ ను, కో కన్వీనర్ గా వనతడుపుల అంజయ్యను నియమించడం జరిగింది. త్వరలో అన్ని మండలాల కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ఉద్యమ కారులు, భూక్య గంగాధర్ నాయక్, ఎస్వీ మల్లిక్ తేజ, జవ్వాజి శంకర్, పంచరి ప్రవీణ్, మారంపల్లి లక్ష్మణ్, నక్క విజయ్, బాలె శంకర్, కొండ్ర జగన్, మల్యాల సతీష్, కుమార్, నలువాల రాము, డప్పు స్వామి, మహిళా కన్వీనర్ వనిత, మానస, గంగాధర నరేష్, రవీందర్, క్రాంతి, నారాయణ, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గులాం అహ్మద్ హుస్సేన్ కుమారుడి వివాహానికి హాజరైన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

**సూర్య కరీంనగర్ టౌన్**

ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్ద కుమారుడు ఇస్మాయిల్ హుస్సేన్ వివాహ వేడుకకు ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ హాజరయ్యారు. వరుడు ఇస్మాయిల్ హుస్సేన్ కు ఆశీర్వదించి, ఆశీస్సులు అందించి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈవివాహ రిసెప్షన్ హైదరాబాద్ నగరంలో శంషాబాద్ మే ఫేర్ కన్వెన్షన్ లో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో..ఎమ్మెల్యేలు మాజిద్ హుస్సేన్, మీర్ జుల్ఫెకార్అలీ, ముబీన్ అహ్మద్, జాఫర్ హుస్సేన్ మేరాజ్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, ఎమ్మెల్సీలు రహ్మత్ బేగ్, రియాజుల్ హసన్ ఇఫ్ఫాయింది, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు మసిఉల్లాహ్ ఖాన్, మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇస్హాఖ్, అక్బర్ హుస్సేన్, ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేఖ్ అబూబకర్ ఖాలీద్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ముఖీత్ చందా, బిస్మిల్లా ట్రావెల్స్ అధినేత హాబీబ్ ఖులి, ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీతో పాటు జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, కరీంనగర్ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో, అచీవర్స్ పాఠశాల, అలియన్స్ క్లబ్ ఆద్వర్యం లో ఘనంగాసంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన డా.ఎలగందుల శ్రీనివాస్, ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి,అల్లె గాలిపెల్లి నాగేశ్వర్, అలియన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు ఈ ముగ్గుల పోటీలను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో , భోగి, సంక్రాంతి, కనుమ ప్రాముఖ్యాన్ని వివరించారు. మహిళలు సంక్రాంతి పండుగ ఉట్టి పడేలా వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. తదనంతరం విజేతలకు మొదటి బహుమతి, రెండవ బహుమతి, 3వ బహుమతి, పాల్గొనే వారందరికీ అచీవర్స్ పాఠశాల, అలియన్స్ క్లబ్ ఆద్వర్యంలో సంయుక్తంగా బహుమతి ప్రదానోత్సవం చేయడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ సి.హెచ్. పల్లవి, పాఠశాల సిబ్బంది,అలియన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులైన చీకోటి శ్రీనివాస్ గాంధీ, కొంజర్ల మహేష్ ,ఎస్ ఎల్ విఎం ఎస్ ఎం ప్రసాద్, ఎం. విద్య సాగర్ రెడ్డి, సోమారపు వేంకటేశ్వర్లు, పుల్లల శ్యాం, పండుగ నాగరాజు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చొప్పదండిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**సూర్య, చొప్పదండి**



స్వామి వివేకానంద 162వ జయంతి చొప్పదండిలో వివేకానంద యూత్ క్లబ్ అద్యక్షులు దండె శ్రీనివాస్ అద్యక్షతన ఘనంగా ర్వహిం చారు .జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి,సాంబయ్య హాజరై వివేకానందుడి విగ్రహానికి పూల మాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ లు పంచారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నలుమాచు రామక్రిష్ణ, మాడూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, కొట్టె అశోక్, క్లబ్ కార్యదర్శి వలుస లక్ష్మణ్, కోశాధికారి మంచాల మోహన్, కస్తూరి వెంకటేష్, దూస రాము,గుండ్ల శంకర్, మామిడాల నిరంజన్, సామల రమేష్,గోవులకొండ ప్రదీప్,అంజిబాబు, తెలుకుంట సత్యం పాల్గొన్నారు.

## TSTRANSCO TSDISCOM ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లెవల్ ఫుట్బాల్ టోర్నమెంట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



TSTRANSCO.. TSDISCOM ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లెవల్ ఫుట్బాల్ టోర్నమెంట్ ఖమ్మం జిల్లాలో తేది-09-01-2025 నుండి 11-01-2025 నిర్వహించడం జరిగింది.ఇందులో కరీంనగర్ జిల్లా ఎలక్ట్రిసిటీ ఫుట్బాల్ జట్టు విజయం సాధించింది.ఫైనల్ మ్యాచ్ ఖమ్మం, కరీంనగర్ జట్ల మధ్య హెూరాహెూరీగా జరుగగా 3-1 తేడాతో కరీంనగర్ జట్టు విజయం సాధించింది.కరీంనగర్ జట్టుకు నాయకత్వం వహించిన మద్దెల రవీందర్ గారూ జట్టులోని ప్రతి ఒక్క ఆట గారికి హృదయా పూర్వక అభిందనలు తెలియా జేశారు.అలాగే కరీంనగర్ %బాజు% రమేష్ బాబు కరీంనగర్ కెప్టెన్ మద్దెల రవీందర్ ను, కరీంనగర్ ఫుట్బాల్ టీమ్ సభ్యులకు అభినందనలు తెలిపారు.అలాగే కరీంనగర్ టౌన్ %ణజు% రాజమ్ ,కరీంనగర్ రూరల్ %ణజు% తిరుపతి, కరీంనగర్ టౌన్ -1 %ూణజు% శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ ఫుట్బాల్ జట్టుకు అభినందనలు తెలిపారు.

## సింగాపూర్ లో ముగ్గుల పోటీలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావణ్య, మాజీ సర్పంచ్ మంద మంజుల, సిఏ గుడిపాటి లలిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరు.

## - బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని, కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కవిత బాన్సువాడలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతు.. రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదనీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతుల కోసం



కెసిఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందనీ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనీ, ముఖ్యంగా మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తుందని, గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదనీ ఎత్తి చూపించారు. గురుకులాల్లో తిండి సరిగలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి వెయ్యి కోట్ల చొప్పున కేసీఆర్ పది వేల కోట్లు ఇచ్చారని, కాంగ్రెస్ పాలనలో ఏడాదికి 1000 కోట్లు పోచారం తీసుకురాగలుగుతారా, ప్రజలకు పనికిరాని పార్టీ మారుడు ఎందుకు అని ప్రశ్నించారు. కొంతమంది నాయకులు పార్టీ మారిన బీఆర్ఎస్ తో ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని, బాన్సు వాడ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేద్దామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. అంతకు ముందు బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.




## ప్రైవేట్ సెక్యూరిటీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఆకుల శ్రావణ్ కుమార్ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఎస్అండ్ పిసి, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కలిసి జమ చేసిన రూ.96,600/- ఆర్థిక సహాయం ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామిలు అందచేశారు. ఈ కార్యక్రమం లో యాక్టింగ్ జమిందార్ ఐ.ఓదన్న, బొచ్చు శంకర్, వైష్ణవి కాంట్రాక్టర్ సతీష్, కుమారస్వామి, మేద రమేష్, అగ్గి నాగరాజు, ప్రైవేట్ సూపర్వైజర్లు తూముల రాజేశం, కలవెన సదానందం, కనవేన మహేందర్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి కి సన్మానం

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రఘుపాల్ రెడ్డి ని కాంగ్రెస్ నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, మధుకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, అమృత ప్రభాకర్, కొండల్ రెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, పిట్టల రవీందర్, జున్నుతల కొండల్ రెడ్డి, శ్రీధర్ లు ఉన్నారు.

## మద్దికుంట గ్రామములో విరంగం చేసిన నక్క

### - నక్క దాడిలో నలుగురికీ తీవ్ర గాయాలు

**సూర్య, ముస్తాబాద్**



నక్క దాడిలో నలుగురికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన మద్దికుంట గ్రామములో చోటు చేసుకు ంది.వివరాల్లోకి వెళితే మద్దికుంట గ్రామానికి చెందిన సూత్రం రాధమ్మ అనే మహిళపై తెల్లవారుజామున నక్క దాడి చేసింది.ఈ ఘటనలో రాధమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి.మరో ముగ్గురు వ్యక్తులపై కూడా నక్క దాడి చేసింది.వెంటనే రాదమ్మాను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించగా,మిగతా ముగ్గురినీ ముస్తాబాద్ హాస్పిటల్ కు తరలించారు.నక్క దాడిలో గాయాల పాలు అయిన వారికి ప్రాణాపాయం తప్పడముతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.గాయపరిచిన నక్కను గ్రామస్తులు చంపేశారు.



## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ల అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి మైదానంలో శ్రీ పాదరావు స్మారక క్రికెట్ పోటీలు ఆదివారం జరిగాయి. శ్రీపాద కప్ మంథని డివిజన్ స్థాయి క్రికెట్ మ్యాచ్ లో మైదంబండ జట్టుతో జరిగిన మ్యాచ్ లో డిఎస్బి జట్టు సభ్యులు వి. మహేష్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కొట్టే సందీప్, దాసరి శివ, ఎరుకల బాపు, అంజి, మద్దీ తిరుపతి, పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 162వ వివేకానంద జయంతి వేడుకలు జ్యోతి నగర్ లోని ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లాబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవ వేడుక.

**సూర్య, ఇల్లంతకుంట**



స్వామి వివేకానంద162 వ జయంతిని, జాతీయ యువజన దినోత్సవ వేడుకను వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మామిడి పర్శరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన ఆదర్శ ధర్మ విధానాలు, ఆదర్శ భావాలతో సన్మార్గంలో మార్గంలో యువత ప్రయాణించాలని, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకోవాలని ప్రపంచానికి సోదర భావాన్ని చూపించి హిందుత్వం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దేశభక్తి కలిగిన హైందవ సన్యాసి స్వామి వివేకానంద అని, యువత వజ్రతుల్య సంకల్పంతో ఉక్కు నరాలతో ఇనుప కండరాలతో అత్యంత శక్తివంతమైన సమాజాన్ని నిర్మించాలని, యువత మత్తు పదార్థాలకు, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని ప్రపంచాన్ని ఏకం చేయగల శక్తివంతమైన యువత భారతదేశంలోనే ఉందని ప్రపంచంలో అంతటికి భారతదేశం ఒక పూజ గది వంటిదని మన భారతమాతని ప్రతి ఒక్కరు తల్లిగా భావించాలని స్వామి వివేకానంద సూచిస్తూ పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ రావు, నార్ల రామకిషన్, ఒగ్గు నర్సయ్యయాదవ్,కూనుబోయిన బాలరాజు, బత్తిని అంజన్న, తాటిపల్లి మహేష్,ఎం.రాజు, ఏగుర్ల శ్రీనివాస్, కాసుపాక కిషన్, బొల్లం ధనంజయ్ భూమళ్ళ అనిల్, శ్రీను, సంతోష్ , వినయ్, కార్తీక్ వివిధ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అలిశెట్టి మాటలు అక్షర సత్యం

### - మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత

**సూర్య జగిత్యాల**

ఓట్లు అన్ని మావి ఓటర్ల బతుకులు ఎండమావి అక్షర సూర్యుడు అని అలిశెట్టి మాటలు అక్షర సత్యం అని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. ఆదివారం అలిశెట్టి జయంతి వర్ధంతి సందర్భంగా జగిత్యాలలోని అంగడి బజార్ లో గల వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవి, చిత్రకారుడు,తెవట ఫోటోగ్రాఫర్ గా చి వరకంటూ సమాజం కోసమే తండ్లాడిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి ఒకటే రోజు కావడం యాదృచ్ఛికమే అన్నారు. .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు భోగ గంగాధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, కౌన్సిలర్లు మేక పద్మ పవన్ , దాసరి లావణ్య నాయకులు చింతగంగాధర్, వెంకటేశ్వర్లు, వోల్లాల గంగాధర్, రిజ్వాన్, భారత్, వేణుమాధవ్, ప్రణయ్, ప్రతాప్, అజయ్, నవీన్, పవన్, గంగాధర్, మాజీ పద్మశాలి సంఘ అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సుఖసంతోషాలతో ప్రజలు పండుగలను జరుపుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

సుఖ సంతోషాలతో కొత్తపెల్లి పట్టణ ప్రజలు భోగి పండుగను జరుపుకోవాలని కొత్త పల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణ ప్రజల కు ఎల్లప్పుడూ దేవుని కృప కటాక్షాలు ఉండాలని పేర్కొన్నారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.



## అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణ బీసీ క్వార్టర్స్ కు చెందిన కారంపొడి ఎల్లమ్మ (75 ) మృతి చెందగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో అంతిమ సంస్కారాలకు రామకృష్ణ సేవా సమితిని సంప్రదించారు.స్పందించిన రామకృష్ణ సేవాసమితి దాత సింహాచలం ప్రభాకర్ ఆచార్య చొప్పదండి బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు, దేవత పూజ సామాగ్రి సెంటర్ అంత్యక్రియలకు 5000 రూపాయలు అందించారు.సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారం, సభ్యులు పడకంటి కృష్ణ విహెచ్పి ద్వారా బాధిత కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించారు.నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన ప్రభాకర్ ఆచార్యులతో పాటు అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఇతర దాతలందరికీ రామకృష్ణ సేవాసమితి వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అందజేత

**సూర్య కామారెడ్డి జనవరి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్బంగా ఆదివారం నాడు రామారెడ్డి రోడ్డులో వాహనాలకు రేడియం రిఫ్లెక్టీవ్ టేప్ అమర్చడం జరిగింది. రాత్రి వేళలో ముందుగల వాహనాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి వాహదారులందరు వీటిని అమర్చుకోవాలని సూచించడం జరిగింది. ఇలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టడం జరుగుతుందని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క డ్రైవర్ ఈ అవగాహన కార్యక్రమంలో పాలుపంచుకొని తమ వాహనాలను అన్ని విధాలుగా తనిఖీ చేసుకున్న తర్వాతనే వాహనాన్ని ముందుకు తోలాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి వాహనాన్ని రవా ణాధికారులచే ఇట్టి కార్యక్రమములో సర్టిఫై చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి కె. బిక్షపతి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి

### - కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి బీ

**సూర్య కొత్తపల్లి**

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీద కౌశిక్ రెడ్డి దాడి సిగ్గుచేటు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదం స్వామి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన డాక్టర్ సంజయ్ మీద దాడి సిగ్గుచేటు కౌశిక్ రెడ్డి ప్రవర్తన గత కొన్ని రోజులుగా చూస్తే అతని మానసిక పరిస్థితి సరిగా లేదని మాకు అనిపిస్తుందని అని ఎద్దేవా చేశారు. ఒక అధికారిక సభ నడుస్తున్నప్పుడు ఒక తోటి ఎమ్మెల్యే పై దాడి చేయడం ఏంటి అని ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ హయాంలో చేసిన పనులను మేమే చేశామనడం సిగ్గుచేటు

## -కాంగ్రెస్ అబద్దాలు మానుకోవాలి - మల్కపేట రిజర్వాయర్ లో 2 టీఎంసీ ల నీటిని నింపాలి.

## - బిఆర్ఎస్ కార్యాలయాలపై దాడి హేయమైన చర్య - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య

**సూర్య కోనరావుపేట**

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ నాయకులు మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని,కాంగ్రెస్ అబద్దాలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ ను మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం మల్కపేట ప్రాజెక్టు పనులను 95 శాతం పూర్తి చేసి రెండు పంపులను ట్రయల్ రన్ పూర్తి చేసి ప్రాజెక్టులో ఒక టీఎంసి నీటిని నింపిందన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు ఇటీవల ప్రాజెక్టును సందర్శించి రెండు టీఎంసీలు నింపామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కేవలం 0.2 టీఎంసీల నీరు మాత్రమే నింపి 2 టీఎంసీలు నింపినామనడం సిగ్గుచేటన్నారు. రెండు టీఎంసీల నీరు నింపితే ప్రాజెక్టులో నీళ్లన్నీ ఎక్కడికి పోయాయని



ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. రైతులకు అండగా ఉంటే కాలువలు ఎందుకు కూరుకుపోతున్నాయన్నారు.ఇప్పటికైనా మాయవ ాటలు చెప్పకుండా రైతులపై చిత్తశుద్ధి ఉంటే రైతు రుణమాఫీ,రైతు భరోసా అందించడంతో పాటు సాగునీటి కరువు లేకుండా చూడాలన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కార్యాలయాలపై కాంగ్రెస్ దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు ఫ్యాక్షనిస్ట్ పాలన నడుస్తుందని హెద్దేవా చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.మల్కపేట ప్రాజెక్టు కు 2 టీఎంసీ ల నీటిని నింపకపోతే రైతులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశావేని మహేష్ యాదవ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ మంద రాజిరెడ్డి,మాజీ సర్పంచులు గోపు పర్శరాములు, మంతెన సంతోష్,కెందే గంగాధర్,వంశీ కృష్ణ రావు,ప్యాక్స్ డైరెక్టర్లు శ్రీనివాస్ గౌడ్,దేవయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి చంద్రయ్య,యాస రాజం,మాజీ ఉపసర్పంచ్ లు దొంతరవేని శ్రీనివాస్ గౌడ్,పూడూరి ప్రవీణ్,పొన్నం పర్శరాములు గౌడ్,నాయకులు ప్రతాప్ రెడ్డి,వంగపల్లి శ్రీనివాస్,అరె మహేందర్,బొజ్జ మల్లేశం,మందాల శ్రీనివాస్, రమణారెడ్డి,జిన్నా అనిల్, మాసం సుమన్,సిద్దంశెట్టి శ్రీనివాస్,కాసర్ల రాజు,(ఆటో )శ్రీనివాస్,కిరణ్ గౌడ్,నాగుల రాజు, ఉత్తేమ్ శ్రీనివాస్,తీగల శ్రీనివాస్ గౌడ్,గోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

## - జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం ముందస్తుగా ఉత్సాహంగా ముగ్గుల పోటీలను మేరు సంఘం భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పదని ఆమె అన్నారు. మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు నిర్వహించడం అభినంద నీయమని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కన పరిచిన మహిళ లకు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బహువ ుతులు ప్రదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లావణ్య-ప్రవీణ్, మెరు సంఘం అధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం ,ఉపాధ్య క్షులు రాగిళ్ల నారాయణ, కోశాధికారి మల్లేష్,సహాయ కార్యదర్శి రాపర్తి రమాదేవి, కోశాధికారి మ్యాతరి మహేష్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాలలో దొంగల బీభత్సం

## - దుకాణాల్లో వరుస దొంగతనాలు

**సూర్య జగిత్యాల**




జగిత్యాల పట్టణంలో వరుస వరుస దొంగతనాలు కొనసాగుతూనే ఉన్నాయి. పోలీసులు నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో దొంగలు రెచ్చిపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం తెల్లవారు జామున ప్రధాన వ్యాపార కేంద్రమైన రాం బజార్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. రాం బజార్ ప్రాంతంలోని రెండు దుకాణాల్లో చోరీకి యత్నించారు. ఎల్ జి రామ్ లాడ్జి సమీపంలోని మారుతి సూపర్ మార్కెట్ లో రూ 15000 ఎత్తుకెళ్లారు. గోవిందుపల్లిలోని ఐరన్ అండ్ హార్డ్ వేర్ దుకాణంలో చోరీకి విఫలయత్నం చేశారు. బస్ డిపో సమీపంలోని ఓ మెడికల్ షాప్ లో రూ 4000 దొంగిలించారు. దొంగతనాలకు యత్నించిన దుకాణాల్లో సామాగ్రిని చిందరవందర చేశారు. చోరీకి పాల్పడిన దొంగలు ధర్జాగా వెళ్లిపోయారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆదారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. అయితే జగిత్యాల పట్టణంలో రాత్రిపూట పోలీసుల నిఘా లేకపోవడంపై వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల పట్టణంలో ఇంత జరుగుతున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపై వ్యాపార వర్గాల నుండి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. రాత్రిపూట నేరాల నియంత్రణకు బ్లూ కోర్ట్ సిబ్బంది అనుసరించాల్సిన వ్యూహంపై సిబ్బంది ని కమాండ్ చేయలేకపోవడంతో అటు బ్లూ కోర్ట్ పోలీస్ పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే కొనసాగుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి. వరస దొంగతనాల నివారణకు టౌన్ పోలీస్ లు ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడంతో తమ ఆస్తులకు భరోసా లేదని జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు కూడా విమర్శల పాలవుతున్నారు.

# అలిశెట్టి మాటలు అక్షర సత్యం

## - మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత

**సూర్య జగిత్యాల**



ఓట్లు అన్ని మావి ఓటర్ల బతుకులు ఎండమావి అక్షర సూర్యుడు అని అలిశెట్టి మాటలు అక్షర సత్యం అని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. ఆదివారం అలిశెట్టి జయంతి వర్ధంతి సందర్భంగా జగిత్యాలలోని అంగడి బజార్ లో గల వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవి, చిత్రకారుడు,తెవట ఫోటోగ్రాఫర్ గా చి వరకంటూ సమాజం కోసమే తండ్లాడిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి ఒకటే రోజు కావడం యాధృచ్ఛికమే అన్నారు. .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు భోగ గంగాధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, కౌన్సిలర్లు మేక పద్మ పవన్ , దాసరి లావణ్య నాయకులు చింతగంగాధర్, వెంకటేశ్వర్లు, వోల్లాల గంగాధర్, రీజ్వన్, భారత్, వేణుమాధవ్, ప్రణయ్, ప్రతాప్, అజయ్, నవీన్, పవన్, గంగాధర్, మాజీ పద్మశాలి సంఘ అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి

## - కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి బీ

**సూర్య కొత్తపల్లి**



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీద కౌశిక్ రెడ్డి దాడి సిగ్గుచేటు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదం స్వామి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన డాక్టర్ సంజయ్ మీద దాడి సిగ్గుచేటు కౌశిక్ రెడ్డి ప్రవర్తన గత కొన్ని రోజులుగా చూస్తే అతని మానసిక పరిస్థితి సరిగా లేదని మాకు అనిపిస్తుందని అని ఎద్దేవా చేశారు. ఒక అధికారిక సభ నడుస్తున్నప్పుడు ఒక తోటి ఎమ్మెల్యే పై దాడి చేయడం ఏంటి అని ప్రశ్నించారు ఒక ఎమ్మెల్యే అయి ఉండి సమాజానికి ఏం చెబుతున్నట్టు కనీస రాజకీయ అవగాహనవిలువలు లేనటువంటి కౌశిక్ రెడ్డి నీకు తగిన గుణపాఠం కాంగ్రెస్ కార్యకర్తలు చెప్తారని నీ ప్రవర్తన మార్చుకోకపోతే రానున్న రోజులలో హుజురాబాద్ నియోజకవర్గం లో ఒక్క జడ్పిటిసి ఎంపీపీ స్థానాన్ని కూడా నువ్వు గెలుచుకోలేవని హెచ్చరించారు. మీలాంటి వల్ల యువత రాజకీయాల్లోకి రావడానికి భయపడుతున్నారు మీ ప్రవర్తన చూస్తే హుజురాబాద్ ప్రజలు మేము అనవసరంగా కౌశిక్ రెడ్డిని గెలిపించామని మీ నియోజకవర్గంలో అనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# సుఖసంతోషాలతో ప్రజలు పండుగలను జరుపుకోవాలి

**సూర్య కొత్తపల్లి**



సుఖ సంతోషాలతో కొత్తపెల్లి పట్టణ ప్రజలు భోగి పండుగను జరుపుకోవాలని కొత్త పల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పట్టణ ప్రజల కు ఎల్లప్పుడూ దేవుని కృప కటాక్షాలు ఉండాలని పేర్కొన్నారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ అక్షర సూరీడు అలిశెట్టి

## - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ అక్షర సూరీడు అలిశెట్టి అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ అసోసి యేషన్స్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అలిశెట్టి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంగడిబజార్ లో ఉన్న అలిశెట్టి విగ్రహానికి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో కవి సమ్మేళనము నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నా బాల్య మిత్రుడుగా అలిశెట్టి అయినందుకు గర్వంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత అలిశెట్టి కవితలు ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల్లో ప్రవేశ పెట్టడం తెలంగాణ కవుల గుర్తింపుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, సింగం గంగాధర్, భాస్కర్, రాజ్ గోపాల్ చారి, బి.రాజేశ్వర్, బీ.కరుణ, పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్,టీ బీసీ. జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**



యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ తమ లక్ష్యాన్ని నిర్ధారించుకొని అది సాధించేవరకు ఆగకుండా శ్రమించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మిని స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 7న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువ కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, వార్డ్ కౌన్సిలర్ చుక్క నవీన్, పేట అధ్యక్షులు పదాల విశ్వ ప్రసాద్, పేట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదాల కృష్ణ ప్రసాద్, యువజన సంఘాల నాయకులు మర్రిపల్లి శ్రీనివాస్, చోలేశ్వర్ కళాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య చొప్పదండి**

సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో ప్రవేశాలను కోరుతూ గురుకుల సొసైటీ రూపొందించిన వాల్ పోస్టర్ ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు.పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను బలోపేతం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హతకలిగిన విద్యార్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో 80 సీట్లు ఉంటాయని ఆరు నుండి తొమ్మిది తరగతుల వరకు ఖాళీలను భర్తీ చేస్తారని అన్నారు. మీసేవ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వాతి,సైనిక్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కాళహస్తి పాల్గొన్నారు.

